# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 18, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు




## సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు హైకోర్టు వారెంట్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝూకు హైకోర్టు వారెంట్ జారీ చేసింది. ఓ కేసు విషయంలో బుధవారం న్యాయస్థానానికి హాజరుకావాల్సి ఉన్నప్పటికీ గైర్హాజరవ్వడమే కాకుండా ఎలాంటి

2లో...

# రాష్ట్రంలో కొనసాగుతున్న.. ప్రజా పాలన

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



### ఘనంగా ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త

తెలంగాణ నిజాం చెర నుండి 17సెప్టెంబర్ 1948లో విముక్తి పొంది,అఖండ భారత్‌లో విలీనమైందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు.ఇంతటి ప్రాముఖ్యత గల సెప్టెంబరు 17న తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి లక్ష్మణ్ కుమార్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం ప్రసంగించారు.ఆనాటి వీరయోధ్కులైన కొమరం భీమ్, దొడ్డి కొమురయ్య, రావి నారాయణ రెడ్డి, స్వామి రామానంద తీర్థ, సర్దార్ జమలాపురం కేశవరావు, వట్టికోట ఆళ్వార్ స్వామి, చాకలి ఐలమ్మ, భీంరెడ్డి నర్సింహా రెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బద్దం ఎల్లారెడ్డి,

2లో..






2లో..

## ఇల్లు బాగుండాలంటే ఇంటిలోని మహిళల ఆరోగ్యం బాగుండాలి

**మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించేందుకు స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్**

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**అక్టోబర్ 2 వరకు మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక క్యాంపుల నిర్వహణ**

**కలెక్టర్‌తో కలిసి ప్రారంభించిన ఎంపీ గడ్డం వంశీ**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఇల్లు బాగుండాలంటే ఇంటిలోని మహిళలు వారి ఆరోగ్యం బాగుండాలని, మహిళల ఆరోగ్యం పట్ల నిరక్ష్యం వహించకుండా కేంద్ర ప్రభుత్వ పథకాన్ని వినియోగించుకుంటూ వైద్య పరీక్షలు చేసుకోవాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ అన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని



2లో..

## సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజా పాలన

**రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్**

**పెద్దపల్లి కలెక్టరేట్‌లో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజా పాలన కొనసాగుతుందని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుంది

(మొదటి పేజీ తరువాయి..)

సురవరం ప్రతాపరెడ్డి, ప్రజాకవి కాళోజీ, మగ్దూం మొహియొద్దీన్, షోయబుల్లాఖాన్, బండి యాదగిరి, దాశరథి కృష్ణమాచార్య, సుద్దాల హనుమంతు, కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి ఇంకా... ఎందరో మహానుభావులు తెలంగాణ గడ్డపై జన్మించి ఈ ప్రాంతాన్ని సుసంపన్నం చేశారన్నారు. వారందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం అనేది ఒక భౌగోళిక స్వరూపం మాత్రమే కాదు. ఇది ఒక అస్తిత్వ పోరాటానికి ప్రతీక. అనాదిగా అణగదొక్కబడిన తెలంగాణ ప్రాంతంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం దశాబ్దాలుగా పోరాటాలు నిరంతరం కొనసాగాయి. నాటి ప్రఖ్యాతి గాంచిన "తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం" నుండి నేటి "మిలియన్ మార్చ్" వరకు ఉవ్వెత్తున చేసిన అనేక పోరాటాలు చరిత్రలో ప్రసిద్ధిగాంచాయి. 1956 రాష్ట్రాల పునర్విభజన చట్టం ప్రకారం తెలంగా!!ణఆంధ్ర ప్రాంతాలను కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోంది. "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం" పురస్కరించుకుని కరీంనగర్ జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

## ఇల్లు బాగుండాలంటే ఇంటిలోని మహిళల ఆరోగ్యం బాగుండాలి

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించేందుకు స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య క్యాంపులో హెల్త్ చెక్ అప్ చేసుకొవాలని అన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగిన మహిళలకు సంబంధిత చికిత్సను కూడా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ప్రతినెల దాదాపు 200 పైగా ప్రసవాలు విజయవంతంగా జరుగుతున్నాయని, ఈ సేవలో కూడా వినియోగించుకోవాలని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి, అంబులెన్స్ సేవలు అందించేందుకు అవసరమైన సోమ్ము ఎంపీ నిధుల నుంచి అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల హాస్పిటల్ నిర్మాణ పనులను ఎంపీ వంశీకృష్ణ పరిశీలించారు. భవన నిర్మాణం నాణ్యమైన పద్ధతిలో నిర్మాణం చేపట్టాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చొరవతో పెద్దపల్లి జిల్లా ప్రజలు వైద్య సేవలు సౌకర్యవంతంగా ఉండేందుకు అత్యాధునికమైన టెక్నాలజీతో నిర్మిస్తున్నారని హాస్పిటల్ నిర్మాణం పూర్తయితే జిల్లాలోని వివిధ గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ 17 నుంచి అక్టోబర్ 2 వరకు 15 రోజులు మహిళల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల పట్ల ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజా పాలన

(మొదటి పేజీ తరువాయి..)

ముందుగా పోలీసు గౌరవ వందనం స్వీకరించి, అనంతరం జాతీయ పతాకావిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం గ్యారెంటీ పథకాలను ఒక్కోకటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో నూతనంగా 12, 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారీ చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. కాకతీయ కాలువ క్రింద ఉన్న 2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ, 10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్‌ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామని అన్నారు. 13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండిరగ్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు, బిటి రోడ్లు, స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పురపాలక భవనం, డంప్ యార్డ్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని, 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథని లో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, డి.వేణు, డిసిపి కరుణాకర్, ఆర్డీఓ బి.గంగయ్య, కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్ తదితరులున్నారు.

## సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు హైకోర్టు వారెంట్

(మొదటి పేజీ తరువాయి..)

రిప్లై ఇవ్వకపోవడంపై కలెక్టర్ కు వారెంట్ ఇష్యూ చేసినట్లు పెట్టేసిన తెలిపారు. మిడ్ మానేరులో తన ఇంటిని కోల్పోయినప్పటికీ అధికారులు నష్టపరిహారం చెల్లించలేదని రాజన్న సిరిసిల్ల జిల్లా చీర్లవంచ గ్రామానికి చెందిన నిర్వాసితుడు వేల్పుల ఎల్లయ్య గతంలో హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారించిన హైకోర్టు ఎల్లయ్యకు పరిహారం చెల్లించాలని గత జూన్ లో తీర్పు వెలువరించింది. ఈ మేరకు కలెక్టర్కు ఆదేశాలు జారీ చేసింది, కానీ ఎల్లయ్యకు ఎలాంటి పరిహారం చెల్లించలేదు. ఈ నేపథ్యంలో దీనిపై మరోసారి విచారణ చేపట్టిన హైకోర్టు ఇవాళ కోర్టుకు హాజరుకావాలని గతంలోనే నోటీసులు పంపించింది. కానీ ఆ నోటీసులకు సందీప్ కుమార్ ఝా ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. పైగా దీనిపై ఎలాంటి సమాధానం కూడా ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు న్యాయమూర్తి వారెంట్ ఇష్యూ చేసినట్లుగా పిటిషనర్ తరఫున న్యాయవాది వెల్లడించారు.

# ఆరోగ్యవంతమైన కుటుంబమే దేశ సంక్షేమం

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దేశవ్యాప్తంగా మహిళలకు పెద్దపీటవేస్తూ స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్‌కు కేంద్ర ప్రభుత్వం రూపకల్పన చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తెలిపారు. బుధవారం జనగామ మండలం శామీర్‌పేటలోని చంపక్‌హిల్స్ వద్ద ఉన్న ఎంసిహెచ్ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వస్థనారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంను దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించగా జిల్లాలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్, డిసిపి రాజమహేంద్రనాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ లతో కలిసి ఆలేరు శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబంఅంతా సంతోషంగా ఉంటుందని, కుటుంబం సంతోషంగా ఉంటేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు.

మహిళలు తన కుటుంబమే పరమావధిగా పెట్టుకుని ఆరోగ్యంపట్ల శ్రద్ధ తీసుకోకపోవడంతో జన్మించే శిశువులు

ఆరోగ్యవంతులుగా ఉండకపోవడం జరుగుతున్నదని, శిశువులను సంపూర్ణ ఆరోగ్యంగా తీర్చిదిద్దేందుకు మహిళల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటేనే దృఢంగా ఉంటారని తద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని చూడగలుగుతామన్నారు.

## ఘనంగా ప్రజాపాలన వేడుకలు

**-జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలో సెప్టెంబర్ 17ను పురస్కరించుకొని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48గంటల నుండి ఒక్కొక్కటిగా ఇచ్చిన హామిలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆడబిడ్డలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ మహాలక్ష్మి పథకం అమలు చేసి ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. నిరుపేదలు సైతం కార్పోరేట్‌స్థాయి వైద్యం పొందాలనే లక్ష్యంతో రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని 5లక్షల నుండి 10లక్షలకు పెంచడంతో పాటు అధనంగా 163చికత్సలను అందులో చేర్చడం జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500లకే వంటగ్యాస్ సిలెండర్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేద వర్గాలకు విద్యుత్ బిల్లుల బారం తగ్గించి గృహజ్యోతి పథకం కింద 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లు పథకంలోభాగంగా నియోజకవర్గానికి 3500చొప్పున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. రుణమాఫి పథకం కింద రైతులకు 2లక్షల వరకు రుణమాఫి చేయడం జరిగిందన్నారు. రైతుభరోసా కింద ఎకరానికి రూ.12వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నూతన రేషన్‌కార్డులను మంజూరి చేసి జిల్లాలో 558రేషన్ షాపుల ద్వారా 2.70లక్షల కార్డులకు 5,127టన్నుల సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధరతో పాటు రూ.500బోనస్ అందజేయడం జరుగుతుందన్నారు. రైతులకు రైతుభీమా పథకంలో భాగంగా రూ.5లక్షలతో భీమా చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని మారుమూల గ్రామాలు, జిల్లా సమాగ్రాభివృద్ధికి నిత్యం కృషిచేస్తున్నారని తెలిపారు. జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్స ల్‌టొప్పొ, అనిల్‌కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభివృద్దే లక్ష్యంగా సమయ సవరణ

నర్సంపేట, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త



విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా సమయ సవరణ సవరించడం జరిగిందని కళాశాల ప్రధానోపాధ్యా యురాలు శ్రీపాల అన్నారు. బుదవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాలాలు కళాశాలల సమయ సారిని సవరించినందుకు పిఆర్‌టియుటిఎస్ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డికి నర్సంపేట మైనారిటీ గురుకుల అధ్యాపకులు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు, అధ్యాపకులకు నూతన టైం టేబుల్ ఒత్తిడి తగ్గించేదిగా ఉందని టైం టేబుల్ సవరించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వారిపైన ఒత్తిడి తొలగించే విధంగా నూతన టైం టేబుల్ తయారు చేయుట కొరకు తీవ్రంగా కృషి చేసి అధికారులను ప్రభుత్వాన్ని ఒప్పించినందుకు ఎమ్మెల్సీ పింగళి శ్రీ పాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీపాల, నర్సంపేట మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోడం సాంబయ్య , శీలం మల్లయ్య,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు షానా ఉమామహేశ్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాత శ్యామ్ ప్రసాద్ ,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఓదెల సురేందర్, మహిళా కార్యదర్శి కల్పన దేవి, మైనార్టీ పాఠశాల కళాశాల అధ్యాపకురాళ్ళు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

### రక్తదానం చేసిన బిజెపి నేతలు

**మానకొండూర్, ప్రభాత వార్త:**

మానకొండూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి జన్మదినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలవేసి విశ్వకర్మ యొక్క ఖ్యాతిని తెలియజేశారు. ముందుగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నబోయిన ఓదెలు, బిజెపి జిల్లా నాయకులు రంగు భాస్కరాచారి హాజరై మాట్లాడుతూ కారణజన్ముడు నరేంద్ర మోడీ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, దేశానికి మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ విమోచన శుభాకాంక్షలు తెలియజేశారు. నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా రక్తదానం చేసిన కంది రాజిరెడ్డి, తాళ్లపల్లి సంపత్, గూడ వినోద్, మద్దివేని వెంకటేష్, కొమిరె ప్రణయ్, ముద్దసాని వెంకట రాజిరెడ్డి, జంగిలి రాకేష్, గుండేటి లక్ష్మీనారాయణ, దొంగల శ్రీధర్, సింగారపు వేణు, గట్టష్ లకు కృతజ్ఞతలు



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాపాక ప్రవీణ్, అప్పాని తిరుపతి, మొగిలి శ్రీనివాస్, రావుల శంకరాచారి, బోంగోని శ్రీనివాస్ గౌడ్, సొన్నకుల శ్రీనివాస్, వంగల ఆంజనేయులు, భాషబోయిన ప్రదీప్ యాదవ్, అడప రవి, ఆరెల్లి శ్రీహరి, మీసా రమణయ్య, తాడూరి కిరణ్ రెడ్డి, రంగు సంపత్ గౌడ్,గాడిచర్ల భూమయ్య, వాసాల భానుచందర్, కనుకుంట్ల కొండయ్య, కొండ్ర వరప్రసాద్, పిన్నింటి రాజేందర్ రెడ్డి, నందగిరి బలరాం, ఉడత దేవేందర్, ఆళ్ల రాజగోపాల్ రెడ్డి, వుషకోయిల శ్రీనివాస్, కోల శ్రీనివాస్, మీస రాజేష్, వైద వైదిక్, రాజు, గంగాదేవి శ్రీనివాస్, హరీష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగు వరుసల రహదారి కోసం గ్రామ సభ

### పార్టీ నాయకుల పెత్తనం పై గ్రామస్థుల ఆగ్రహం

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం లో బుధవారం రోజున తహసీల్దార్ రమేష్ అధ్యక్షతన సుందరగిరి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి నిమిత్తం అభిప్రాయ సేకరణ కోసం రైతు వేదికలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామం లో ఉన్న ప్రస్తుత రహదారిని వెడల్పు చేయాలానే ఉద్దేశ్యం మేరకు, ప్రభుత్వ ఆదేశానుసారం ఇప్పటి వరకు ఇచ్చిన 50 ఫీట్ల మార్కింగ్ ప్రకారం కాకుండా కొత్తగా 40ఫీట్లతో రోడ్డు వెడల్పుపై ఇండ్లు, భూములు కోల్పోతున్న గ్రామస్థుల అభిప్రాయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఇండ్లు, భూములు కోల్పోతున్న బాధితులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 40 ఫీట్ల వెడల్పు కాకుండా మరింత తగ్గించాలని, ఇండ్లు, భూములు కోల్పోతున్న వారికి తగిన పరిహారం అందించాలని, మొత్తానికే ఇండ్లు కోల్పోతున్న వారిని గుర్తించి వారికి నూతన ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ సభలో కొంతమంది గ్రామస్థులు గ్రామం మధ్యలో నుండి రోడ్డు వేయాలని మరో కొంతమంది గ్రామం పక్క నుండి బైపాస్ రోడ్డు వేయాలని అధికారులను కోరారు. తహసీల్దార్ మాట్లాడుతూ 40ఫీట్ల రోడ్డు వెడల్పు చేయుటకు సమ్మతంగా ఉన్న వారిని సంతకాలు చేయాలని కోరగా అందుకు ఒక్కరు కూడా సంతకాలు చేయుటకు



అంగీకారం తెలుపలేదు. మొదటగా ఎవరిని అడిగి గ్రామం లో 50ఫీట్ల మార్కింగ్ ఇచ్చారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అధికార పార్టీ నేతల పెత్తనం ఇందులో అవసరం లేదని, గ్రామ సోషల్ మీడియాలో వెడల్పు తగ్గించాలని అడిగితే అధికార పార్టీ నేతలు ఫోన్ లు చేసి బెదిరిస్తున్నారని తహసీల్దార్ దృష్టికి తీసుకు వచ్చారు. కొంతమంది అధికార పార్టీ నేతలు రోడ్డు వెడల్పు పై గందరగోళం సృష్టిస్తున్నారని, మరో గ్రామ సభలో కేవలం ఇండ్లు, భూములు కోల్పోతున్న వారితో మాత్రమే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చెయ్యాలని వారు కోరుతున్నారు. మొత్తానికి రోడ్డు వెడల్పు సమస్య ఒక కొలిక్కి రాకపోవడం తో అధికారులు తలలు పట్టుకున్నారు. మరో గ్రామ సభ నిర్వహణకు అధికారులు రంగం సిద్ధం చేసుకోబోతున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఒరుగంటి భారతి, పంచాయతీ కార్యదర్శి సంపత్, ఆర్ అండ్ బీ అధికారులు, గ్రామ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ జన్మదినం సందర్భంగా రక్తదానం

**చందుర్తి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**



భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని వే ములవాడ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జి చెన్నమనేని వికాస్‌రావు ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గ స్థాయిలో రక్తదాన శిబిరం నిర్వహించగా రక్తదాన శిబిరంలో 15 మంది చందుర్తి మండల బిజెపి నాయ కులు పాల్గొని రక్తదానం చేశారు. చందుర్తి మాజీ ఉపసర్పంచి చిర్రం తిరుపతి సైతం రక్తదానం చేశారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలలో మండలంలోని గ్రామపంచాయతీల ఆవరణలో జాతీయ జెండా ఎగురవేసి ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తాహసిల్దార్ ఆఫీస్ లో ఎండి మజీద్, మండల పరిషత్ ఆఫీసులో మండల ప్రత్యేక అధికారి కిషోర్, మార్కెట్ ఆఫీసులో మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ సంతోష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలం గాణ చరిత్రలోనే అత్యంత కీలకమైనదని బానిస పాలన నుంచి విముక్తి జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు జీవన్, అనూష,ఎంపీవో సురేష్ రెడ్డి, గొల్లపల్లి పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, ఏ ఎం సి వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, కార్యదర్శి వరలక్షి ్మ, ఏఎంసీ డైరెక్టర్ సిబ్బంది, తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**బీర్ పూర్, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో అన్ని గ్రామాలలో మీ గ్రామ పంచా యతీలలో మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయల లో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయజెండా ఎగరేసి ఘనంగా ఉత్సవాలు నిర్వహించుకున్నారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి రామచందర్,ఎంపిడిఓ భీమేష్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుజాత నిర్వహించారు. వివిధ గ్రామ పంచాయతీలలో గ్రామ కార్యదర్శిలు ప్రత్యేక అధికారులు కార్యక్రమాలను నిర్వహించారు.

## ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య

**చందుర్తి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన న్యాత లచ్చవ్వ(52) అనే మహిళ బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది, లచ్చవ్వ గత కొద్ది రోజుల నుండి కడుపు నొప్పితో బాధపడుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు, కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు, మృతురాలి భర్త రాజయ్య గత పది సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు, మృతురాలి పెద్దకొడుకు దేవదాసు కూడా అనారోగ్యంతో మృతి చెందాడు, మరో కుమారుడు నరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం వేములవాడ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## విధి వంచిత కుటుంబం.. వీధిన పడింది..

### గుండెపోటుతో భార్య మృతి.

### విషం తాగి చావు బ్రతుకుల మధ్య భర్త

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**





వ్యాపార రంగాలలో రాణిస్తూ పలు కుటుంబాలకు ఉపాధి కల్పిస్తూ పట్టణంలో ఒక హోదా కల్గిన కుటుం బంగా నాటి జమ్మికుంట మేజర్ గ్రామపంచాయితీలో భార్య, భర్తలు ఇద్దరు పది సంవత్సరాల పాటు వార్డు సభ్యులుగా రాజకీయాలలో ఒక వెలుగు వెలిగి, వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించి, కొడుకు అమెరికాలో స్థిరపడగా, కూతరు హైద్రాబాద్‌లో స్థిరపడిపోయింది. అందరిని నమ్మి అన్ని వ్యాపారాలలో కాలు మోపి, చివరకు ఓ ప్రభుత్వ ఉద్యోగి నయవంచనకు గురై ఆస్తులన్ని కోల్పోయి, ఉన్న ఏకైక ఇంటిలో ఉంటూ, కాలం గడుపుతున్న భార్య, భర్తల్లో ఆర్థిక ఒడిదుడుకలతో, ఇరువురి మధ్యన గొడవలకు దారితీయడం, ఆ గొడవ మంగళవారం సాయంత్రం జరగడం, బుధవారం తెల్లవారే సారికి ఆ భార్య మృతి చెంది ఉండడం. అటువైపున పక్కన పడుకున్న భర్త భార్య పరిస్థితిని చూసి, పలువురికి ఫోన్‌లో సమాచారం ఇచ్చి, మనోధైర్యాన్ని కోల్పోయి, అమె లేకుంటే నేను బ్రతకలేను అన్న బాధతో విషంతాగి కుప్పకూలిపోయిన విధి వంచిత విషాద సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో పలువురిని కంటతడి పెట్టించింది. ఈ సంఘటన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. పట్టణానికి చెందిన దిడ్డి సుధాకర్, దిడ్డి శ్రీదేవి (53) అనే భార్య భర్తలు చాలా కాలంగా రైస్ ఇండస్ట్రీస్, కాటన్ ఇండస్ట్రీస్‌లో వ్యాపారాలు చేసి, ఎందరికో జీవనోపాది కల్పించిన కుటుంబం. వ్యాపారంలో నష్టాలను చవిచూడడంతో అన్నింటికి దూరమైన కుటుంబం తనకు ఉన్న కొంత ఆస్తిని అమ్ముకుని, పట్టణానికి చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు గత 25 సంవత్సరాలుగా కరీంనగర్ జిల్లాతో పాటు రాష్ట్ర రాజదాని దాని పరిసరాలలో వందలకోట్ల రూపాయల రియలేస్టేట్ సామ్రాజ్యాన్ని ఎలుతున్నారు. ఆయన మాటలు నమ్మి, ఆయన వలలో చిక్కుక్కున్న భార్య, భర్తలు వారి దగ్గర ఉన్న ఆస్తులను అమ్మి (ఉద్యోగి అయిన ఆ రియల్టర్‌కు) పదేళ్ల క్రితమే దానదత్తం చేసి నష్టపోయారు. ఎనిమిది సంవత్సరాల క్రితం వారి వద్ద ఉన్న 25లక్షల రూపాయల నగదును సదురు ప్రభుత్వ ఉపాధ్యాయునికి ఇవ్వడం జరిగింది. కొంత కాలం ఇంట్రెస్ట్ (మిత్తి) ఇవ్వగా, కొంత కాలం తర్వాత అది కూడా ఇవ్వడం మానేసాడు. చేతిలో చిల్లి గవ్వ లేకపోవడం, భార్య, భర్తలు పిల్లలపై ఆధారపడడం వీరు అప్పులు ఉన్న వారికి సకాలంలో ఇవ్వకపోవడంతో భార్య, భర్తల మధ్య పలుమార్లు అప్పుడప్పుడు చిన్న చిన్న గొడవలు జరుగుతూ వస్తున్నాయని చుట్టుపక్కల వారు తెలిపారు. 25లక్షల రూపాయల కోసం గురువారం జమ్మికుంటలో పెద్దమనుషల సమక్షంలో పంచాయితీ సమయాన్ని పెట్టుకున్నారని, మంగళవారం సాయంత్రం భార్య, భర్తల మధ్య ఇంట్లో చిన్న గొడవ జరగినట్లు చుట్టుపక్కల వారు తెలిపారు. ఇద్దరు సాయంత్రం భోజనం చేసి పడుకున్నారు. తెల్లవారు పలుమార్లు భార్య శ్రీదేవిని భర్త సుధాకర్ పిలవడంతో ఎలాంటి సరిసప్పుడు లేకపోవడంతో, లేచి ఆమెను కదిలించగా, శ్రీదేవి శరీరం చల్లబడి ఎలాంటి చలనం లేకపోవడంతో, బోరున ఏడుస్తూ, చుట్టుపక్కల వారికి,స్నేహితులకు, బంధువులకు సమాచారం అందించారు. అప్పటికే ధైర్యం కోల్పోయిన భర్త సుధాకర్ అప్పటికే విషం తాగిన విషయాన్ని ఎవరికి చెప్పకపోవడంతో వారందరి సమక్షంలో బాత్రూమ్‌లోకి వెళ్లి మోషన్స్, వాంతిగ్స్ చేసుకోవడం, మందు వాసన రావడంతో సుధాకర్‌ను హుటాహుటిన ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆ ఆసుపత్రిలో సుధాకర్ చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. జరిగిన సంఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీదేవి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. అమెరికాలో ఉన్న కుమారుడు తల్లి మరణవార్త విని కుటుంబీకులు తెలిపారు.

## 19న ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహణ

**ప్రభాతవార్త కొనరావుపేట:** కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీ డీవో శంకర్ రెడ్డి తెలిపారు. ఈనెల 19 నిర్వహించే ఈ సామాజిక తనిఖీ ప్రజావేదికలో అధికారులు అందరూ పాల్గొనాలని కోరారు.

**టీసీ పోయినది**

బండారి హరీష్ తండ్రి :సంపత్ కుమార్, కరీంనగర్ జిల్లా, చిగురుమామిడి మండలం రేకొండ (బండారుపల్లి) నా టీసీ (ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్) 10.09.2025 రోజున కరీంనగర్ నుండి రేకొండ ఇంటికి వెళుతుండగా మార్గ మాధ్యలో ఎక్కడో పడిపోయింది. ఎవరికైనా దొరికినచో ఇవ్వగలరు. 9493671475

## తిరుమలలో కోరుట్ల చిన్నారి నృత్యం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయ కళా దర్బార్ రాయలసీమ రంగస్థలి తిరుపతి వారి ఆధ్వర్యంలో 35వ వార్షిక సర్ణోత్సవ న్రృత్య కళోత్సవాలు ఘనంగా నిర్వ హించారు. తిరుపతిలోని మహతి ఆడి టోరియంలో నిర్వహించిన ఈ నృత్య పోటీల్లో కోరుట్ల పట్టణానికి చెందిన చిన్నారి చెట్పల్లి శాన్విక పాల్గొని ప్రతిభ చాటింది. తల్లిదండ్రులు , గురువుల ప్రోత్సాహంతో ఆరేళ్ల వయసులోనే తిరుమల లాంటి మహా పుణ్యక్షేత్రంలో అతిరథమహారధుల సమక్షంలో ఆకట్టుకునే నృత్య ప్రదర్శన చేసిన చిన్నారి శాన్విక ను పలువురు ప్రశంసించారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



భారతీయ జనతా పార్టీ మేడిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం జాతీయ జెండా ఎగరవేసి, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ మాట్లాడుతూ ఆనాడు నిరంకుశ నియంత పాలన చేసిన రజాకార్లను సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని విముక్తి చేసి భారత దేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. అలాగే భారతదేశ ముద్దుబిడ్డ ప్రధాని నరేంద్ర మోడ జన్మదిన వేడుకలు మేడిపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అనారోగ్యంతో ఉన్నవారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ క్యాతం దశరథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోస్కి మధు, తాజా మాజీ సర్పంచ్ లు మామిడి ధర్మారెడ్డి, తౌటు తిరుపతిరెడ్డి, రమేష్ మాజీ ఎంపిటిసి మేకల రాజు, ఉపాధ్యక్షులు హనుమంత చారి, ఆది రమేష్, మండల నాయకులులక్ష్మీ మ్రపతి,హనుమాన్లు, చంద రమేష్ రఘు రమేష్ రెడ్డి నరేందర్ రెడ్డి రాజేష్ వెంకటేష్ గణేష్, భారతీయ జనతా పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మ్యాధం వినోద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి లు మాట్లాడుతూ నిజాంకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాడినపుడు బీజేపీ, టిఆర్ఎస్ పార్టీలు ఎక్కడున్నాయని, వాళ్లకు మాట్లాడే అధికారం ఎక్కడిదని ప్రశ్నిచారు. ప్రజల్ని అయోమయానికి గురిచేసి,లబ్ది పొందాలనుకుంటుందని, ఎన్ని కుయుక్తులు పన్నిన ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలందర్ రెడ్డీ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి లాజర్, పాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాసరెడ్డి సీనియర్ నాయకులు నరసయ్యా, నర్సా రెడ్డి, అంకం ప్రభాకర్, ముస్కెమ్ జలందరగౌడ్, జంగిలీ నరేష్, శ్రీనుగౌడ్ స్వామిగౌడ్, వేముల లింబాద్రి, ఎండీ అన్వర్, ప్రేంసాగర్, రాజేష్ సల్మాన్, శంకర్లు పాల్గొన్నారు

## 36 మందికి కంటి శస్త్ర చికిత్సలు

**భీమారం, ప్రభాతవార్త :**




భీమారం మండల కేంద్రంలో వొద్దినేని సురేందర్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వొద్దినేని హరిచరణ్ రావు (తాజామాజి జడ్పీ వైస్ చైర్మెన్), లయన్స్ క్లబ్ సంయుక్తంగ సోమవారం 15వ తేదీన నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 148 మంది వివిధ అనారోగ్య సమస్యలతో క్యాంపు లో పేరు నమోదు చేసుకోగ 112 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ శిబిరంలో 36 మందికి కంటి ఆపరేషన్ లు అవసరం కాగా కరీంనగర్ రేకుర్తి లోని కంటి ఆసుపత్రి కి తీసుకువెళ్లి కంటి ఆపరేషన్ లు నిర్వహించారు. వొద్దినేని సురేందర్ రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో కంటి చూపు ప్రసాదించినందుకు 36 మంది లబ్ధిదారులు వొద్దినేని హరిచరణ్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమారం తాజామాజి సర్పంచ్ చెక్కపల్లి అరుణ, రఘు, తాజామాజి ఎంపీటీసీ పల్లి అర్జున్, మాజి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఉదిగిరి రమ్యఆదిరెడ్డి, తాజామాజి ఉపసర్పంచ్ బస్వరాజుల రాజు, రేండ్ల మధు, బినవేణి రెడ్డి, పరమేశ్వర్ రావు, ద్యావనపల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

**భీమారం, ప్రభాతవార్త:**



భీమారం మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎమ్మార్వో రవి కిరణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సాంప్రదాయాలను శాశ్వతం చేసేందుకు ప్రజలందరు శ్రద్ధ వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యుటీ తహసీల్దార్ పద్మ, ఆర్ ఐ రాజారామ్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## దొసిలి ఫౌండేషన్ ఆద్వర్యంలో నిరుపేద కుటుంబానికి చేయూత

**భీమారం, ప్రభాతవార్త :**



దొసిలి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ ఆధ్వర్యంలో భీమారం మండలం రాగొజిపేట గ్రామానికి చెందిన కొమ్మనపెల్లి స్వామి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా కుటుంబానికి తన వంతుగా ఎంతో కొంత సాయంగా ఉంటుందని 50 కిలోల బియ్యం అందశారు.

## కోరుట్ల పురపాలక సంఘంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కోరుట్ల పురపాలక సంఘంలో ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ జాతీయ జెండా పతాక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, టీపీస్ రమ్య, ఎఈ లక్ష్మి, జేఏఒ శివకుమార్, ఇంచార్జ్ రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్, అశోక్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**భీమారం, ప్రభాతవార్త :**



భారతీయ జనతా పార్టీ భీమారం మండల శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురష్కరించుకొని భీమారం మండల కేంద్రంలో మండల బీజేపీ అధ్యక్షుడు నాగం శివకుమార్ ఆధ్వర్యంలో లో జాతీయ జెండా ఎగురవేశారు. భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు పండ్లు, ఫలాల వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు అన్నాడి జలపతి రెడ్డి, ఎల్లాల గంగారెడ్డి, ఉపాధ్యక్షులు గోపు సాయిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ రాము, కోటగిరి లింగం గౌడ్, రాఘవరెడ్డి, బూత్ అధ్యక్షులు, నాయకులు, మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**




ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనం లభించాలని ఉద్దేశంతో కారిఫ్ సీజన్లో జి జి ఎల్ వరి రకం విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ లు స్పందన, శ్రీనివాస్, స్వాతి లు మండలంలోని సంగెం గ్రామంలో పర్యటించి పంటపొలాలను పరిశీలించారు. రైతులు విత్తనం కోసం వేసిన పంటలను జాగ్రత్తగా చూసుకోవాలని, మెరుపులు ఉంటే వాటిని తీసివేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని నాగమణి, వ్యవసాయ విస్తరణ అధికారి నరేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయవాది మహమ్మద్ నవీద్ ఉద్దీన్ ఘన సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని మోమిన్ పుర 4వ వార్డు లో "ఫిదా బాయ్స్ గ్రూప్" అబ్దుల్ రహీం నాయకత్వంలో పట్టణానికి చెందిన మొహమ్మద్ నవీద్ ఉద్దీన్ ను తన బీఎ. ఎల్ఎల్బి విద్యను పూర్తి చేసుకుని తెలంగాణ హైకోర్టులో న్యాయవాదిగా తన సేవలు ప్రారంభించినందుకు గాను ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిదా బాయ్స్ గ్రూప్ సభ్యులు , మహమ్మద్ అంజద్, మహమ్మద్ జునైద్, ముహమ్మద్ జీషాన్, మహమ్మద్ సల్మాన్, మొహమ్మద్ ముజీబ్, మహమ్మద్ ఆఫీసర్, ఇమ్రాన్, బాసిత్, ఆర్షద్, షోయబ్, ఇర్ఫాన్, అజర్, సాజిద్, అజీమ్, అబ్దుల్ ఘణి, షేక్ జమీర్, మహమ్మద్ కలీం, అబ్దుల్ కరీం, మహమ్మద్ యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు



# ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం రాష్ట్ర ప్రజల చారిత్రక ఆకాంక్ష

### ఘనంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం ఈ ప్రాంత ప్రజల చారిత్రక ఆకాంక్ష అని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు. పెద్దపల్లిలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, తెలంగాణ విలీన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు ఘనంగా నివాళి అర్పించి, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17న తెలంగాణ చరిత్రలో ఒక కీలక రోజు అని, ప్రజలు ఫ్యూడల్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా, ప్రజాస్వామిక మార్పు కోసం సుదీర్ఘ కాలం పోరాటం సాగించామని అన్నారు ఆ పోరాట ఫలితంగానే నిజాం పాలన అంతమొంది అని హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనమైంది అని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత కూడా మన ఆకాంక్షలు నెరవేరకపోవడంతో మళ్ళీ తొలి, మలి దశ ఉద్యమం సాగి చివరికి తెలంగాణ



రాష్ట్రం సాధించగలిగాం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు త్వరగా న్యాయం చేస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు మంద భాస్కర్ యాదవ్, దబ్బెడ చంద్రకళ, చర్లపల్లి సురేష్ గౌడ్, కందుల అశోక్ పటేల్, సింగారపు రవికుమార్ యాదవ్, అనుముల కళావతి, లలితా ఠాగూర్, రూపా ఠాగూర్, కతేజ, మొలుగూరి నర్సయ్య, చంటి నరసక్క, అడ్లూరి హరిత, కల్వల తిరుపతి, బుర్ల ధనుంజయ్, మద్దెల పోషాలు, గుర్రాల వీరేశం, దొంగల సతీష్, కొమురయ్య, శ్రీనివాస్, రమేష్, కలవేన శ్రీనివాస్ తదితరులున్నారు.

## గ్రామ గ్రామాన విమోచన దినోత్సవ వేడుకలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

నైజాం రాక్షస పాలనకు విమోచన జరిగిన సెప్టెంబర్ 17 సందర్భంగా బుధవారం ప్రతీ గ్రామం లో జాతీయ జెండాను ఎగురవేసి విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి పేర్కొన్నారు. మన్నెంపల్లి గ్రామం లో జరిగిన వేడుకల్లో మండల కార్యకర్తలు హాజరై సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరించారు. సెప్టెంబర్ 17 రోజున వేడుకలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సమాజం పై రజాకార్ల దౌర్జన్యాలకు మద్దతిచ్చినట్లేనా అని ప్రశ్నించారు. బీజేపీ అధికారం లోకి వస్తేనే తెలంగాణా విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవచ్చని, రాజాకార్ల పాలనకు వంత పాడే కాంగ్రెస్, బిఆర్ఎస్ లాంటి పార్టీ ల కుట్ర లను తెలంగాణ సమాజానికి తెలిసేలా ప్రతీ కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా మిఠాయిలు పంచి



పెట్టి సంబరాలు జరుపుకున్నారు. సేవా పక్వాడ్ మండల కన్వీనర్ కొయ్యడ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుజ్జుల రాజిరెడ్డి, కొండపాక ప్రభాకర్, వేల్పుల ఓదయ్య, బూత్ అధ్యక్షులు కోతి రాజు, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గొల్ల గణేష్, కామెర వెంకటేష్, దుర్గుంటి చంద్రశేఖర్ రెడ్డి, కిన్నెర ముత్తిలింగం, మోతె కొమురయ్య, సుదగోని శ్రీనివాస్, ఇనుకొండ రమేష్, కందుకూరి ఈశ్వరచారి, అరుకాల సత్యనారాయణ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

## అమరవీరుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ అసోసియేషన్స్ కార్యాలయాల ఆవరణల్లో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. . ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పాఠ్య పుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల చరిత్రను చేర్చాల్లన్నారు. ఆ పోరాట చరిత్రను ఈ నాటి తరానికి స్ఫూర్తిదాయకంగా తెలియ పరిచేందుకు తెలంగాణ చరిత్రను, సంస్కృతి, సాంప్రదాయాలను శాశ్వతం చేసేందుకు ప్రభుత్వం శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీ ఉద్యోగుల జేఏసి జిల్లా చైర్మన్ నాగేందర్ రెడ్డి, ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్ల జిల్లా కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి, కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, కట్ట గంగాధర్, ఎం.డి.యాకూబ్, దిండిగాల విఠల్, నారాయణ, బాల య్య, సయ్యద్ యూసుఫ్, ఎం.డి.ఇక్బాల్, రాజ్ గోపాల్ చారి, కొండాపూర్ యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

### క్రియాయోగ ధ్యానంతో సాఫల్యవంతమైన జీవితం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

ప్రాచీన భారతీయ రుషి పరంపర నుంచి వరంగా వచ్చిన సనాతన క్రియాయోగ ధ్యానం అభ్యసించడం ద్వారా ఆనందకరమైన, సఫలయ వంతమైన జీవితం సాధ్యమని శ్రీ రామచంద్ర మిషన్ ధ్యాన శిక్షకులు మంచాల కృష్ణ అన్నారు . బుధవారం జగిత్యాల పట్టణం లోని స్వామి వివేకానంద మిని స్టేడియంలో, వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా యువజన మరియు క్రిడల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల ఉచిత యోగ, ధ్యా నోత్సవము సాధన లో భాగంగా వాకర్స్, క్రీడాకారులు ఉత్సహం గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వాకర్స్ అధ్యక్షుడు నేరెళ్ల వెంకన్న, సంత గౌతంరెడ్డి, మెరుగు శ్రీనివాస్, గంప ప్రసాద్, సుధాకర్ రావు, గౌరీ శంకర్, ప్రదీప్, నాగభూషణం, కృష్ణ, మహేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పనులను పరిశీలించిన ఆర్‌డిఎం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లిలోని రాఘవపూర్ గుట్ట మున్సిపల్ డంపింగ్ యార్డ్ వద్ద జరుగుతున్న బయో మైనింగ్ లెగస్సి వేస్ట్ వర్క్స్‌ను రీజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (ఆర్‌డిఎంఎ) షాహిద్ మసూద్, ఎస్ఇ శ్రీనివాస్ రావు బుధవారం పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**జూలపల్లి, ప్రభాతవార్త:**



తెలంగాణ విమోచన దినోత్సవం సెప్టెంబర్ 17 పురస్కరించుకొని రాష్ట్ర పార్టీ శాఖ సూచన మేరకు భారతీయ జనతా పార్టీ జూలపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి, మండల అద్యక్షులు కొప్పుల మహేష్ జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ మంత్రి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో, భారత ప్రభుత్వం సైనిక చర్యతో నైజాం సంస్థానాన్ని 1948 సెప్టెంబర్ 17 న భారత్ యూనియన్‌లో విలీనం చేసుకునే వరకు కొనసాగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో తెలంగాణ ప్రాంతం భారతదేశంలో విలీనం జరిగి తెలంగాణకు విమోచనం అయ్యింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుడిపాటి సంతోష్ రెడ్డి, బొజ్జ సంపత్, బుసారపు రవీందర్ గౌడ్, గడ్డం తిరుపతి రెడ్డి, పెద్దోళ్ల ఐలయ్య, మల్లెత్తుల అంజి యాదవ్, దాడి రవీందర్, గడ్డం మల్లారెడ్డి, బండారి శ్రీకాంత్, బుస అభిలాష్, బొడిగే లక్ష్మణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందస్తుగా బతుకమ్మ వేడుకలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో ముందస్తుగా పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోదావరిఖని కళ్యాణ్ నగర్ ఏరియాలో ఈ వేడుకలను చేపట్టారు. తీరోక్క పూలతో పూలతో బతుకమ్మ లను పేర్చి, మహిళలంతా ఒక చోటుకు చేరి బతుకమ్మ ఆట పాటతో హోరెత్తించారు. ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత సంతోషంగా చేసుకునే పండుగలు బతుకమ్మ పండుగ ఒకటనీ, రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ వేడుకలకు బతుకమ్మ వేడుకలకు గణ ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బూత్ కమిటీ సభ్యులు జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సంగెం వేణుగోపాల్, దావు సంపత్ రెడ్డి, కోడూరి చంద్రమోళి, కత్తెర్ల హరీష్, గోనెల కిషన్, అడ్డగుంట పరశురాములు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## నిరంతరం అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలి

**రామగుండం ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వార్డు అధికారులు విధులు నిర్వహించాలని రామగుండం ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ అన్నారు. కొంత మంది వార్డు అధికారులు గ్రామ పరిపాలనాధికారులుగా నియామకమై బదిలీ అయిన నేపథ్యంలో నగర పాలక సంస్థలో పని చేస్తున్న ఇతర సిబ్బందితో ఆయా స్థానాలను భర్తీ చేశారు. బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించి వార్డు అధికారుల విధులు, భాధ్యతలను వారికి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్‌లో మున్సిపల్ సేవలు సమర్థంగా అందించడంలో పూర్తి భాధ్యత వార్డు అధికారులదేనని అన్నారు. ప్రజల నుండి ఫిర్యాదు రాక ముందే వారి సమస్యలు గుర్తించాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తున్న వారికి తప్పనిసరిగా జరిమానా విధించాలని అన్నారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, అసిస్టెంట్ కమిషనర్ వేంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శంకర్ రావు, ఖాజా, వార్డు అధికారులు పాల్గొన్నారు.

### ప్రీప్రైమరీ ఇన్ స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

ఈ నెల 21 లోపు ప్రీ ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్, ఆయా పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన పని చేయుటకు ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. అభ్యర్థుల ఒకే నివాసం, హేబిటేషన్ మండలం పెద్దపెల్లి జిల్లా ప్రాధాన్యత క్రమంలో ఎంపిక ఉంటుందని అన్నారు.

# తెలంగాణ రైతాంగ పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి

## సిపిఐ నాయకులు ఎండి ఉస్మాన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం తర్వాత వచ్చిన మార్పులు అనేక ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తి అని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి, సిపిఐ నాయకులు ఎండి ఉస్మాన్ అన్నారు. ఈనెల 11 నుంచి 17 వరకు జిల్లాలో జరుగుతున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద బుధవారం ఉత్సవాలను నిర్వహించారు. ఇందులో భాగంగా పార్టీ పతాకాలను ఎగరవేసి, తెలంగాణ సాయుధ పోరాట యోధుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఉస్మాన్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంతో నిజాం నుంచి విముక్తి లభించడమే గాక వెట్టిచాకిరికి చరమ గీతం పాడిందన్నారు. సాయుధ పోరాటంలో 10 లక్షల ఎకరాలను పేదలకు పంచిన ప్రభావంతో తెలంగాణలో పేదలకు వేల ఎకరాల ప్రభుత్వ భూములను కమ్యూనిస్టుల పోరాటంతో పేదలకు పంపిణీ చేయడం



జరిగిందన్నారు. పేదల హక్కులను ఆస్తులను కాపాడేందుకు సిపిఐ నిరంతరం పోరాడుతుందని, ఎంతమంది పాలకులు వచ్చిన ఎన్ని ప్రభుత్వాలు మారిన చివరకు ఎర్రజెండాకు అధికారంతోనే న్యాయం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు కాటిపాక శంకర్, గన్నరపు సంతోష్, భూమయ్య, ఎల్లయ్య, రాజన్న, జిల్లా రాజయ్య, హమాలి సంఘం కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రధాన మంత్రి మోడీ 75వ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం మెట్పల్లి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం రాద్య బ్లడ్ బ్యాంకులో నిర్వహించిన రక్తదాన శిబిరం లో నాయకులు కార్యకర్తలు రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, ముఖ్య అతిథిగా డాక్టర్ రఘు మాట్లాడుతూ...నరేంద్ర మోడీ మనకు ప్రధాని అవడం అదృష్టంగా భావిస్తూన్నామని, దేశ రూపురేఖలు మార్చిన వ్యక్తి నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయంటే నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులు ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. నిరంతరం ప్రజల కోసమే పని చేస్తూ అన్ని వర్గాల ప్రజల ఆశయాలను నెరావర్చాలని తన ఆశయంగా పేదలను ధనికులు చేయాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి పని కల్పించాలని సంకల్పంతో పనిచేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని అయన ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కుడుకల రఘు, పార్లమెంటు కో కన్వీనర్ గుంటుక సదాశివ్, నాయకులు కొల్లపు



శ్రీనివాస్, చింతల శ్రీకర్ గౌడ్, ఇల్లెందుల కృష్ణమాచారి, ఇల్లెందుల శ్రీనివాస్, తోకల సత్యనారాయణ, డాక్టర్ వెంకటరెడ్డి, సత్య నారాయణ గౌడ్, బోడ్ల నరేష్, జుంగుల అనిల్ గౌడ్, బొడ్ల నాగేష్, బొడ్ల ఆనంద్, సుంకే అశోక్, కొయ్యల లక్ష్మణ్, జెట్టి రూపేష్, తల్లోజి భాస్కర్, తోగిటి రమేష్, కలాలి రాజారెడ్డి, మద్దెల లావణ్య, సోమిడి సునీత, పుల్ల సౌజన్య, ముక్క నరేష్, అరిగేలా రాకేష్, మార్గం మారుతి, గుండె వేణి శేఖర్, బీజేవైఎం నాయకులు, బి. గౌతమ్, కలికోట శ్రీకాంత్, భీమ్నాథ్ విజయ్, అనిల్, తిలక, సదానందం, రాజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ చౌలమద్ది గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బుధవారం జాతీయ జెండాని ఆవిష్కరించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజు పాల్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ నెంబర్ ఎల్‌ఐటి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. లక్షలాదిమంది స్వతంత్ర సమరయోధుల పోరాట ఫలితంగా భారతదేశమంతటికి 1947 ఆగస్టు 15 స్వతంత్ర సిద్ధిస్తే నిజాం రజాకార్ల కబంధహస్తాలలో చిక్కుకున్న తెలంగాణ ప్రాంతానికి హైదరాబాద్ సంస్థానానికి ఆనాటి దేశ ఉప ప్రధాని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి సైనిక చర్య వల్ల నిజాం మెడలు వంచి హైదరాబాద్ సంస్థానానికి విముక్తి కల్పించారని నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ సమాజం మగ్గిపోయిందన్నారు. తెలంగాణ పౌరులను ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులని నగ్నంగా బతుకమ్మ ఆడించి నిరంకుశ పాలన సాగించారని, నిజాం నిరంకుశ పాలన గురించి పాఠ్యపుస్తకాల్లో చేర్చవలసిన అవసరం ఎంతైనా ఉందని, ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గతంలో 10 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ రెండు కూడా ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మైనార్టీ సంతుష్టికరణ కోసం తెలంగాణ చరిత్రను తొక్కి పెడుతున్నారని పేర్కొన్నారు. కానీ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం హర్షించ దగ్గవిషయమని పేర్కొన్నారు. అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని స్థానిక గ్రామపంచాయతీ వద్ద మిఠాయిలు పంచి జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాపక్ష మండల కన్వీనర్ చిలువేరి మల్లేష్ యాదవ్, బిజెపి నాయకులు భోగ గంగాధర్, బూత్ అధ్యక్షులు సూర్య ప్రతాప్ జగడం ప్రతాప్, సంజీవ్, రాజేశ్వర్ రెడ్డి ,కుమార్, సుభాష్, రమేష్, నరేష్ ,జలపతి, రవీందర్, చిరంజీవి, రాజారెడ్డి ,రాజు కొండయ్య, తదితరులు, పాల్గొన్నారు.

---

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా జెండా ఎగరేసి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ స్వరూప, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కిరణ్ కుమార్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ సందీప్ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రసంగించిన నాయకులు తెలంగాణ విమోచన చరిత్రను స్మరించుకుంటూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సమానత్వం, పారదర్శక పాలన పట్ల కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు చేరువైన పరిపాలన ద్వారా తెలంగాణను అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. మండలంలోని పాఠశాలలు, గ్రామపంచాయితీలలో కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ప్రజాస్వామ్య విలువలు, తెలంగాణ విమోచన పోరాటం గురించి అవగాహన కల్పించారు.



---

# మెట్‌పల్లి వార్త



## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

-స్వర్ణకార మహిళల కోలాటాలతో విశ్వకర్మ నిమజ్జనం



మెట్‌పల్లి,ప్రభాతవార్త:

ప్రపంచ సృష్టికర్త, దైవిక వాస్తు శిల్పి, హిందూ దేవుడు విశ్వకర్మ జయంతి ఉత్సవాలను పట్టణంలోని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక స్వర్ణకార సంఘం అధ్యక్షుడు వంగల మహేష్ ఆధ్వర్యంలో గత రెండు రోజుల క్రితం స్థానిక స్వర్ణకార సంఘంలో విశ్వకర్మ భగవానుడి విగ్రహం ఏర్పాటు చేసి, హోమం, పుణ్యాహవాచనం, అన్నప్రసాధ వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. చివరి రోజు విశ్వకర్మ జయంతి పురస్కరించుకుని విశ్వకర్మ విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో పూజించి, మహిళల కోలాటాలతో ఊరేగింపుగా తీసుక వెళ్లి నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్వర్ణకార సంఘం నాయకులు తొగిటి విద్యాసాగర్, శ్రీపాద సతీష్, మల్యాల శేఖర్, కలికోట లక్ష్మణ్, సిల్వర్ జ్యూవెల్లరి, వెండిబంగారు వర్తక సంఘం అధ్యక్షులు తొగిటి రమేష్, బిజ్జరపు నవీన్, కార్యవర్గం కోటగిరి తిరుమల్, తిప్పర్తి వెంకటేష్, బిజ్జరపు రఘునాథ్, గాలిపెల్లి నాగరాజు, తునికి శ్రీనివాస్, ఇల్లెందుల ఉదయ్, వేములవాడ శేఖర్, తొగిటి నరేష్, స్వర్ణకార, వ్యాపార సంఘం నాయకులు ఇళ్లేందుల కృష్ణమాచారి, బిజ్జరపు మురళి, నాంపల్లి మారుతి, నాంపల్లి విద్యాసాగర్, వంగల మహేందర్, బిజ్జరపు భూమేశ్వర్, దొనోజు వెంకటేష్, ఉప్పుల నాగభూషన్, తునికి రాజు, బండ మీది భూమయ్య, తునికి కిషన్, పురోహితులు రామబ్రమ్మం, వంగల మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

చందుర్తి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:



ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలో బుధవారం జాతీయ పథకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి జాతీయ జెండాను ఎగరవేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు, ముఖ్యంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, ఉచిత విద్యుత్తు, రైతు భరోసా, రైతు బీమా ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నామని గుర్తు చేశారు, అలాగే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షులు మొకేలే విజయేందర్ జెండాను ఎగరవేశారు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాధ, ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ భూపతి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై రమేష్, సింగల్ గుండా కార్యాలయంలో పర్సన్ ఇంచార్జి లచ్చయ్య వివిధ కార్యాలల్లో కూడా జెండాను ఎగరవేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఇస్రాజ్ పల్లిలో మోధీ జన్మదిన వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను మండలంలోని ఇస్రాజ్పల్లిలో బిజెపి నాయకులు బుధవారం రాత్రి కేక కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి టపాసులు పేల్చి ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బత్తుల శ్రీనివాస్, మొసలి కొమురయ్య, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రతి మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్సిరిసిల్ల అంబేద్కర్ నగర్ యూపీహెచ్ సీలో స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



మహిళలు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఈ నెల 17 వ తేదీ నుంచి వచ్చే నెల 2 వ తేదీ వరకు నిర్వహించనున్న స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పీ హెచ్ సీలు, అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దవఖానాల్లో ప్రత్యేక వైద్య నిపుణులతో ఆరోగ్య పరీక్షలు చేస్తారని వివరించారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత డయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలన్నారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికి స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల ఆరోగ్య పరీక్షలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్య శిబిరాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ , సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపా , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తెలంగాణ విమోచన దినోత్సవం బుధవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగింది. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ పాఠశాలలో విమోచన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఎగురవేశారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ మారుతి రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి రాఘవేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కొమిరిశెట్టి విజయ, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో అనముల రాజేందర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై అనిల్ కుమార్, సెస్ కార్యాలయంలో డైరెక్టర్ గొరినేని నారాయణరావు లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ను జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య,సి.ఐ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.17వ పోలీస్ బెటాలియన్ లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం 17వ పోలీస్ బెటాలియన్ సర్దాపూర్ లో బెటాలియన్ కమాండెంట్ సురేష్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ ఎం.ఐ. సురేష్ మాట్లాడుతూ మనమందరం ప్రజాపాలన దినోత్సవము జరుపుకోవడానికి కారణం ఆగస్టు 15న దేశమంత స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ రాజ్యం నిజాం పాలనలో 1948 సెప్టెంబర్ 13 వరకు నిజాం పాలనలో మగ్గిపోతున్నది అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సెప్టెంబర్ 13 నుండి సెప్టెంబర్ 17 వరకు ఆపరేషన్ పోలో అనే సైనిక చర్య జరిపి హైదరాబాద్



రాజ్యంను భారత యూనియనులో కలపడంతో హైదరాబాద్ రాష్ట్రం ఏర్పడి రాష్ట్ర ప్రజలకు విముక్తిని కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రతి సంవత్సరం అందుకే సెప్టెంబర్ 17 ను తెలంగాణా విమోచన దినోత్సవంగా పాటిస్తారు. తెలంగాణ ప్రాంతానికి నిజాం పాలన నుంచి విముక్తి కలిగిన సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ జె .రాందాస్, జి.జగదీశ్వర రావు , సురేష్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవం



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

విరాట్ విశ్వకర్మ వంటి మహనీయులు దైవసమానులు గా ఉన్నారని మన భవిష్యత్తు తరాలు వారు ఇలాంటి మహనీయుల గురించి తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, బీసీ కుల సంఘాల నాయకులు జిల్లా అధికారులు సిబ్బందితో కలిసి విశ్వకర్మ చిత్రపటం కు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అధికారికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని విరాట్ విశ్వకర్మ దైవ రూపంగా, ఆధ్యాత్మికతో, భక్తిశ్రద్ధలతో జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సౌజన్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. గ్రామంలో మొత్తం 57 ఇండ్ల నిర్మాణానికి మార్క్ ఔట్ చేశారు. బేస్మెంట్ లెవెల్ లో 10, గోడల దశలో 10, స్లాబ్ దశలో 20 ఉన్నాయని, 17 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టర్ దృష్టికి ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తీసుకెళ్లారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయిస్తున్న పంచాయతీ కార్యదర్శిని కలెక్టర్ అభినందించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకొని రానున్న పండుగకు గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీనారాయణ,అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రధాని మోది జన్మదిన సందర్భంగా జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం మంగళవారం నిర్వహించారు . తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కార్యాలయంలో జిల్లా జాతీయ జెండా ఆవిష్కరించారు . విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సేవ పక్వాడ్ లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 75వ జన్మదినం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. గుండెల్లో ఆశ, విశ్వాసం నింపిన నాయకుడు, మన ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి 75వ జన్మదిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరంలో కనీసం 75 యూనిట్లు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కో కన్వీనర్ఆడెపురవీందర్ , పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షుడు శీలం రాజు , జిల్లా ఉపాధ్యక్షురాలు బర్కం లక్ష్మి , బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## వినియోగదారుల సమస్యలు పరిష్కారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

వినియోగదారుల పలు సమస్యలు పరిష్కరించనున్నట్లు నిజామాబాద్ జిల్లా సిజిఆర్ఎఫ్ చైర్మన్ నారాయణ అన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని షాది ఖానా లో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. గంభీరావుపేట సబ్ డివిజన్ పరిధిలోని గంభీరావుపేట, వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మండలాల్లోని విద్యుత్ వినియోగదారుల సమస్యలపై పరిష్కార వేదిక కై కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నిర్వహించారు. విద్యుత్ పరమైన వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. సందర్భంగా మాట్లాడుతూ వేదిక ద్వారా ఐదు దరఖాస్తులు వచ్చినట్లు వీటిని త్వరలోనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. నిజామాబాద్, ఆదిలాబాద్, కామారెడ్డి, నిర్మల్, మంచిర్యాల, కె.బి. ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల్లోని హెచ్.టి. మరియు ఎల్.టి. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఈ వేదికలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ సభ్యులు రామకృష్ణ, డిఈ రామ సుబ్బారెడ్డి, ఏడిఈ శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ గొరనేని నారాయణరావు, ఏఈ ఆనంద్ కుమార్ లతోపాటు సబ్ డివిజన్ పరిధిలోని పలు మండలాల వినియోగదారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మోడీ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, ప్రసాద్ రెడ్డి, సీనియర్ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు ఎలేందర్, కోశాధికారి నాగరాజుగౌడ్, సీనియర్ నాయకులు గంట అశోక్, పత్తి స్వామి, రాజేందర్ రెడ్డి, సర్వోత్తం, డాక్టర్ సత్యనారాయణ, కిషన్ రావు, శ్రీనివాస్, శ్రీనివాస్ చారి లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి.



ఇల్లంతకుంట,ప్రభాతవార్తఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం అధికారులను ఆదేశించారు.ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ గ్రామంలోని ఇందిరమ్మ కాలనీని బుధవారం కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కాలనీలో నీరు నిలిచి ఉండడాన్ని కలెక్టర్ గమనించారు.కాలనీలో సీ సీ రోడ్డు,మురుగు కాలువలు నిర్మించాలని అధికారులను ఆదేశించారు.కాలనీలో కావలసిన అన్ని వసతులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.స్థానికులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శశికళ,శ్రీనివాస్, నాయబ్ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి

### -రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ముందుకు వెళ్లడంతో పాటు సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ముందున్నామని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు . రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ ముఖ్యతిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అధికార అనధికారులకు ప్రజా పాలనా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత లు కలిసి రాష్ట్ర బీ. సీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ కు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో అంతర్భాగ మైన ఈ రోజును, తెలంగాణ ప్రజాపాలన దినముగా జరుపుకుంటున్న ఈ వేడుకలకు విచ్చేసిన తెలంగాణ పోరాట యోధులకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, అధికారులకు, నగర ప్రముఖులకు, జర్నలిస్టులకు, ప్రజలకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నా హృదయపూర్వక శుభాకాంక్షలు. సెప్టెంబర్ 17, 1948 సంవత్సరంలో తెలంగాణ నిజాం చెర నుండి విముక్తి పొంది, భారత దేశంలో విలీనమైంది ఇంతటి ప్రాముఖ్యత గల సెప్టెంబరు 17వ తేదీని ఖతెలంగాణ ప్రజా పాలనా దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నాం అన్నారు ఈ సందర్భంగా ఆనాటి వీరయోధులైన కొమరం భీమ్, దొడ్డి కొమురయ్య, రావి నారాయణ రెడ్డి, స్వామి రామానంద తీర్థ, సర్దార్ జమలాపురం కేశవరావు, వట్టికోట ఆళ్వార్ స్వామి, చాకలి ఐలమ్మ, భీంరెడ్డి నర్సింహా రెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బద్దం ఎల్లారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి, ప్రజాకవి కాళోజీ, మగ్దూం మొహియొద్దీన్, షోయబుల్లాఖాన్, బండి యాదగిరి, దాశరథి కృష్ణమాచార్య, సుద్దాల హనుమంతు, కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి ఇంకా... ఎందరో మహానుభావులు తెలంగాణ గడ్డపై జన్మించి ఈ ప్రాంతాన్ని సుసంపన్నం చేశారు. వారందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అన్నారు భారత దేశంలోని అన్ని సంస్థానాలు భారత దేశంలో చేరడానికి అంగీకరించినా నిజాం రాజు అంగీకరించ క పోవడంతో అప్పటి ప్రధాని నెహ్రూ సూచనల మేరకు, హెమ్ మంత్రి సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ నేతృత్వంలో జనరల్ చౌదరి ఆపరేషన్ పోలో పేరుతో నిజాం సంస్థానాన్ని చుట్టుముట్టడముతో గత్యంతరం లేక నిజాం లొంగి పోవడం జరిగింది. 1952 లో సార్వత్రిక ఎన్నికల తరువాత హైదరాబాద్ స్టేట్ ముఖ్యమంత్రి గా 1952 నుండి 1956 వరకు పరిపాలన చేశారు. 1956 లో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినది అన్నారు1956 నుండి ప్రత్యేక తెలంగాణ కోసం గళం ఎత్తినా, 1969 లో తీవ్ర స్థాయిలో ఉద్యమించినా, చివరకు తుది దశ ఉద్యమంలో విద్యార్థుల ఆత్మ బలి దానాలతో చలించిన శ్రీమతి సోనియా గాంధీ దృఢ నిశ్చయముతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి తెలంగాణ ప్రజల కల సాకారమైనది అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్, జమలాపురం కేశవరావు లాంటి మేధావులు తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై నిరంతరం తెలంగాణ ప్రజలను చైతన్యం చేస్తూ తెలంగాణ భావజాలం ప్రజలలో సజీవంగా ఉండేలా చేశారన్నారు. వేడుకల్లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, రాజా గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్తాం

**ఘనంగా తెలంగాణ ఉద్యమకారులఫోరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మరియు తెలంగాణ విలీన దినోత్సవని పురస్కరించుకొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించిన అనంతరం సీట్లు పంపిణీ చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జగిత్యాల జిల్లా అధ్యక్షులు జవ్వాజి శంకర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక కీలకమైన రోజు అని ప్రజలు ఫ్యూడల్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా, ప్రజాస్వామిక మార్పు కోసం సుదీర్ఘ కాలం పోరాటం సాగించమని అన్నారుఆ పోరాట ఫలితంగానే నిజాం పాలన అంతమొంది అని హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనమైంది అని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత కూడా మన ఆకాంక్షలు నెరవేరకపోవడంతో మళ్ళీ తొలి ,మలిదశ ఉద్యమం సాగి చివరికి తెలంగాణ రాష్ట్రం సాధించగలిగాం అని అన్నారుప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం ఈ ప్రాంత ప్రజల చారిత్రక ఆకాంక్ష అని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా అనేక కార్యక్రమాల రూపంలో ప్రభుత్వాన్ని ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని కోరుతున్నామని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని ఉద్యమకారులకు త్వరగా న్యాయం చేస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఉద్యమకారులతో కలిసి ప్రజలకు సీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు జవ్వాజి శంకర్, ప్రధాన కార్యదర్శి భారతపు లింగారెడ్డి, వైస్ చైర్మన్ రాగుల రాజు, ఉపాధ్యక్షులు తన్నీర్ సత్యం రావు, నియోజకవర్గ కన్వీనర్ కొండ్రా ప్రేమ్ కుమార్, ఆర్గనైజ్ సెక్రటరీ అరుముల్ల ఉమేందర్ పరకాల వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా ప్రజలందరికీ బహుమతి

**మండల అధ్యక్షుడు ఆడేపు నరసయ్య**

**బీర్ పూర్ ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విశ్వ గురువు ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి జన్మదినం పురస్కరించుకొని తుంగూర్ గ్రామంలో ప్రజలకు పండ్లు మిఠాయిలు పంపిణీ చేసి అనంతరం మండల ప్రజలకు ప్రధాని జన్మదినం సందర్భంగా మంచి బహుమతిని అందజేయాలని ఉద్దేశంతో బీర్పూర్ భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన వార్షిక ప్రీమియం కేవలం 20 రూపాయలకే 2 లక్షల రూపాయల ప్రమాద బీమా పాలసీ ని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా తుంగూర్ గ్రామ శాఖ ద్వారా బిజెపి మండల అధ్యక్షుడు ఆడెపు నరసయ్య , జిల్లా కార్యదర్శి పాతా రమేష్ ఆధ్వర్యంలో 200 మందికి పైగా బీమా పాలసీలను చేపించినట్లు బిజెపి సీనియర్ నాయకులు ఘర్శకుర్తి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా, మండల నాయకులు, అధ్యక్షులు నర్సయ్య, పాత రమేష్ ఉపాధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి బండారు రవి, కందుకూరి లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు పెండ్యాల ప్రతాప్, మండల ఐటీ సెల్ కో కన్వీనర్ కందుకూరి స్వామి, బీజేపీ నాయకులు దుట నరేందర్, లు పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగపడేది అని ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ చేపించుకోవాలి అని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా తెలియజేయడం జరిగిందని ఇన్సూరెన్స్ ప్రాధాన్యతను ప్రజలందరికీ తెలియజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు, మరియు యూనియన్ బ్యాంక్ మేనేజర్ రవి మాధస్, వెంకట్, శ్రీకాంత్, శరత్, బ్యాంకు ఉద్యోగులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన జగిత్యాల టీఎన్జీవోలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వం తరఫున ముఖ్య అతిథిగా జాతీయ పతాకవిష్కరణ కు విచ్చేసిన తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌ను బుధవారం టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీ మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ శ్రీ జీ.నిరంజఎజిల్లాలోని ఉద్యోగులందరికీ ప్రజా పాలన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండి. వకీల్, టీఎన్జీవో నాయకులు రవిచంద్ర, రవిందర్, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, మధుకర్, అశోక్ కుమార్, మమత, శైలజ, శ్రావణి, రాజశ్రీ, విజయలక్ష్మి ్మ, నాగరాజు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అరుణ, నారాయణ, ముజాహిద్ ఖాన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తక్కల్లపల్లి లైవ్ స్టాక్ అసిస్టెంట్‌కు సన్మానం

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



పశువైద్యపశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా మోర్తోడు మండలం ప్రైమరీ వెటర్నరీ సెంటర్ తిమ్మాపూర్ లో వెటర్నరీ అసిస్టెంట్‌గా పని చేస్తూ జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం పశు వైద్య ఉపకేంద్రం తక్కలపల్లి లైవ్ స్టాక్ అసిస్టెంట్ గా పదోన్నతిపై కె జ్యోతి నియమితులయ్యారు కొత్తగా పదోన్నతి పదవి చేపటినందుకు బుధవారం ప్రాథమిక పశు వైద్య కేంద్రం కల్లెడ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ హిమజ పొలాస పశువైద్య ఉపకేంద్రం వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లక్ష్మీపూర్ వెల్దుర్తి పశువైద్య ఉపకేంద్రం లైవ్ స్టాక్ అసిస్టెంట్ లు విశాల్ నరేష్ ఆఫీస్ సబార్డినేట్స్ అనిత రాజు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శీ చైతన్య టెక్నో కర్కులంలో మోటివేషనల్ తరగతులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాలలోని శ్రీ చైతన్య టెక్నో కర్క్యులం పాఠశాలలో బుధవారం ప్రిన్సిపాల్ సచిన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషనల్ స్పీకర్ (మంచి సూక్తులు) చేత చదువుకోవడం వలన కలిగే ప్రయోజనాలను బోధింపజేశారు. ఈ లాంటి కార్యక్రమంలో వలన విద్యార్థులు చదువులో ముందంజలో ఉండడమే కాకుండా వారిలో సృజనాత్మకత పెంపొందింపజేసే విధంగా మా పాఠశాల ప్రయత్నిస్తుందని అంతేకాకుండా సద్బుద్ధి సత్ప్రవర్తన మరియు మంచి చెడులపై అవగాహన కలిగి వారు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తారని, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో మేము అహర్నిశలు కృషి చేస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ సచిన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ. జి.ఎం . రాజు, కోఆర్డినేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ టీచర్లదే కీలక పాత్ర

## -మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయడంలో అంగన్ వాడీ టీచర్ల పాత్ర అత్యంత కీలకమైనదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఎల్.ఎం.డీ కాలనీలో మహిళా ప్రాంగణంలో పోషణ మాసోత్స వం ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లో చదివే పిల్లలను శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాల్సి న బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు. అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేసినవారవుతారని ఆయన పేర్కొన్నారు. అంగన్ వాడీ కేంద్రాలపై ప్రజల్లో కొంత అపనమ్మకం ఉందని, వారిలో నమ్మకాన్ని కలిగించాల్సి న అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం వల్ల అంగన్ వాడీ కేంద్రాల పనితీరు ఎంతో మెరుగుపడిందని, ప్రైవేటు పాఠశాలలు ధీటుగా పని చేస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల నుంచి ఆదరణ పొందడం కోసం ఎలాంటి ప్రచార ఆర్భాటాలకు పోవాల్సి న అవసరం లేదని, అంగన్వాడీ టీచర్ల పని తీరే మనకు ప్రచార అస్త్రాలు కావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అందుకే అంగన్ వాడీ కేంద్రాల్లో చేరిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధవహించాలని, పోషక విలువలతో కూడిన బలవర్ధక ఆహారాన్నిఅందించాలని, కోడి గుడ్లతోపాటు కూరగాయలు, ఆకుకూరలు విరివిగా ఇవ్వాలన్నారు. చిన్నప్పటి నుంచి పిల్లల్లో చదువు పట్ల ఆసక్తిని పెంపొందించాలని కోరారు. పోషణ మాసాన్ని ఒక నెలకే పరిమితం చేయకుండా సంవత్స రం పొడుగునా కొనసాగించాలని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళతానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. అనంతరం పోస్టర్ ను ఆవిష్కరించడమే కాకుండా చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమాధికారి ఎం.సరస్వతి, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ సుధా రాణి, ఇంచార్జి సీడీపీవో శ్రీలత, తిమ్మాపూర్ మండల తహశీల్దార్ కె. శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పుల్లారావుతోపాటు ప్రాంగణం పరిధిలోని మండలాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# విశ్వకర్మల ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి

శంకరపట్నం, ప్రభాతవార్త:



విశ్వకర్ములు అద్భుత మైన నైపుణ్యం కలవారని, తమలోని అద్భుతమైన కలను ఎన్నో శతాబ్దాల కిందటే ప్రపంచానికి చాటి చెప్పారని మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కన్వీనర్ తాటికొండ సదానందం అన్నారు. ఈ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కేశవపట్నం గ్రామ శివారులోని బ్రహ్మంగారి దేవాలయంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ విశ్వకర్మ జయంతి అర్చకులు ముత్తోజు వెంకటస్వామి నరసింగోజు లింగా చారి నాగుల సత్యనారాయణ ఆధ్వర్యంలో మంత్రోచ్చారణతో హోమం పూజా కార్యక్రమం నిర్వహించారు. కన్వీనర్ తాటికొండ సదానందం మాట్లాడారు కళా నైపుణ్యం విశ్వకర్మల సొంతం అన్నారు. విశ్వకర్ములు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మైపాల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఊ కంటి మధుకర్ స్వర్ణకార సంఘం మండలాధ్యక్షుడు కొండపాక ప్రసాద్ కార్యదర్శి జక్కోజు రమేష్ కోశాధికారి రామ్ గోపాల్ చారి మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి నాయకులు నరసింగోజు కృష్ణ ఓదెల దేవరాజు ఓదెల శ్రీనివాసు కస్తూరి రాజు చారి కస్తూరి రమేష్ చారి మంతెన రవీంద్ర చారి కస్తూరి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కళల్లోనూ రాణించాలి

## -కలెక్టర్ పమేలా సత్పతి


కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:





విద్యార్థులు చదువుతోపాటు వివిధ కళలు, క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి "కళోత్స వ్" పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అన్ని పాఠశా లల్లోని విద్యార్థులకు ఈ కళా పోటీలను సంగీతం, నృత్యం, కథ, దృశ్య కళలు వంటి 12 కేటగిరీలలో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా జిల్లాలో మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా స్థాయి పోటీలను బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా వివిధ కళలు, ఆటల్లోనూ రాణించాలని అన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు ఇలాంటి పోటీలు ఉత్తమ వేదికగా నిలుస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ఇలాంటి పోటీలకు ప్రోత్స హిం చాలన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షి ంచారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విభిన్న రంగాల్లో రాణించేందుకు జిల్లా యంత్రాంగం ఎంతో కృషి చేస్తున్నదని అన్నారు. అన్ని అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సి పల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు ప్రతిబింబించేందుకు ఇలాంటి కార్యక్రమాలు వేదికగా ఉంటాయని అన్నారు. మరో తరానికి ఇలాంటి ఆచార సాంప్రదాయాలను వివరించేందుకు మంచి అవకాశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, ఆంజనేయులు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, జ్యూరీ మెంబర్లు పాల్గొన్నారు. అనంతరం కళోత్స వంలో భాగంగా జిల్లా సైన్స్ మ్యూజియంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన కథలు చెప్పడం, దృశ్య కళల పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సి పల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



# బిఆర్ఎస్ ఆఫీస్‌లో జాతీయ సమైక్యత దినోత్సవం వేడుకలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోజాతీయ సమైక్యత దినోత్స వంను ఘనంగా బుధవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణ రావు నాయకత్వంలో ఈ కార్యమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ పార్టీ ప్రధాన కార్యదర్శి నారదాసు లక్ష్మణ్ రావు పాల్గొనీ, జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ విలీనం చారిత్రక ఘట్టాన్ని స్మరించుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాభవన్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండా ఆవిష్కరించి ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన తెలంగాణ లో ఇంతకాలానికి ఇప్పుడు అసలు సిసలైన ప్రజాస్వామ్య పాలన కొనసాగుతున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్స వం సందర్భంగా బుధవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిజాం రాచరిక పాలన నుంచి విముక్తి పొంది భారతావనిలో హైదరాబాద్ సంస్థానం విలీనమైన రోజును రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్స వంగా నిర్వహిస్తోందన్నారు. సువిశాల భారతావనిలో తెలంగాణ అంతర్భాగమైన రోజును పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా ప్రజలకు, మానకొండూర్ నియోజకవర్గ ప్రజలకు ఆయన తెలంగాణ ప్రజాపాలన దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ నాయకులు బండి మల్లేశం, అలువాల కుమార్, పెంట వినోద్ కుమార్ , వేల్పుల మధు, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, బి.రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు

శంకరపట్నం, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో బుధవారం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు కేకు కట్ చేసి స్వీట్లు పండ్లు పేద ప్రజలకు పంపిణీ చేశారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఏనుగుల అనిల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ప్రపంచ దేశాలలో భారత ను అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమరయ్య, దొంగల రాములు, జంగ జైపాల్ దాసారపు నరేందర్, కనకం సాగర్, బిజిలి సారయ్య, మందాడి జగ్గారెడ్డి, రాసమల్ల శ్రీనివాస్, నిమ్మశెట్టి సంపత్, గౌరవేని శ్రీనివాస్, బొడిగె నరేష్, సుదగోని శ్రీనివాస్, దాసరి సంపత్, ఎల్కపెల్లి సంపత్, బోడ తిరు పతి, వడ్లకొండ రాజేందర్, మొలుగూరి ప్రశాంత్, బొజ్జ సాయిప్రకాష్, కొమ్ము సాగర్, ఎడ్ల కొండల్, గొల్లిపెల్లి శ్రీనివాస్, వెంకటేష్, అనీల్, మహేష్, రంజీత్, మహేందర్, రాములు, అనీల్ వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మానసిక స్థితి బాగలేదు

**ఉపరాష్ట్రపతి ఎన్నికలో క్రాస్ ఓటింగ్ చేసిన ముగ్గురు ఎంపిల పేర్లు దమ్ముంటే బయటపెట్టు.. కాంగ్రెస్ సీనియర్ నేత.. ప్రణవ్**



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి.. నిత్యం మీడియాలో దర్శనమిచ్చేందుకు తనకు తానే ఉన్నవి లేనట్లుగా..? లేనివి ఉన్నట్లుగా ఆయనకు ఆయన భ్రమించుకుని, శాసనసభ్యుడి అన్న స్థాయిని మర్చిపోయి, అసత్యపు ఆరోపణలు చేస్తూ తన సొంత పార్టీలోనే విమర్శలకు గురవుతున్న విషయాన్ని గమనించకుండా ఉప రాష్ట్రపతి ఎన్నిక ఓటింగ్‌లో బిఆర్ఎస్ పార్టీ ఓటు వేయడానికి దూరంగా ఉండి, ఇతర పార్టీల నేతలపై మాట్లాడే అర్హత ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి గానీ, బిఆర్ఎస్‌పార్టీకి గానీ లేదని, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి మానసిక స్థితి బాగలేదని, ఆయనను కుటుంబ సభ్యులు మంచి వైద్యునికి చూపించాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బుధవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌశిక్‌రెడ్డిపై తీవ్రంగా మండిపడ్డారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మంగళవారం హైద్రాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముగ్గురు కాంగ్రెస్ ఎంపిలు ఎన్‌డిఏ ప్రభుత్వానికి ఓట్లు అమ్ముకున్నారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలు పచ్చి అబద్దాలని, కౌశిక్‌రెడ్డికి దమ్ముంటే.. ధైర్యం ఉంటే.. ఆ ముగ్గురు ఎంపిల పేర్లు బయటపెట్టాలని ఒడితల ప్రణవ్ విలేకరుల సమావేశంలో సవాల్ విసిరారు. రాజకీయాలు చేయదల్చుకుంటే ఆరోపణలు వాస్తవానికి దగ్గరగా ఉండాలి. ఆరోపణలు చేసే వ్యక్తికి దానిపై సంపూర్ణ అవగాహన ఉండాలి. పిచ్చోడి చేతిలో రాయిలాగా, ఒకసారి గ్రూప్-1లో ఆవినీతి జరిగింది అంటావ్, ఒకసారి పార్లమెంట్‌లో ఓట్లు అమ్ముకున్నారంటావ్.. అసత్యపు ఆరోపణలు చేయడం రాష్ట్రంలో కౌశిక్‌రెడ్డి అలవాటు అయిపోయిందని, ముఖ్యమంత్రిపై ఆరోపణలు చేస్తే.. తన స్థాయి పెరుగుతుందని భావించు కోవడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శ నమని ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. నిత్యం ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో తాను కనిపించాలన్న కుతుహాలంతో చిన్నపిల్లవాడికంటే అద్వానంగా మీడియా ముందు మాట్లాడుతున్నాడని, ఆయన పార్టీ వారే ముక్కున వేలేసుకుంటున్నారన్న విషయాన్ని కౌశిక్‌రెడ్డి గుర్తించుకోవాలన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలన భ్రష్టుపట్టి పోవడంతో రాష్ట్రంలో అధికార పగ్గాలు ప్రజలు కత్తిరించగా, పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్న వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటిచేసే సత్తాలేక పార్లమెంట్‌లో ఉన్న ఆ నాలుగు ఓట్లు ప్రజాస్వామ్యబద్ధంగా నచ్చిన వ్యక్తికి ఓట్లు వేసుకోక, ఓట్లు వేసిన పార్టీలపై తప్పుగా బురదచల్లడం అసలు కౌశిక్‌రెడ్డికి, ఆ బిఆర్ఎస్ పార్టీకి అర్హత ఉందా..? అంటూ ప్రణవ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గంలో మూడు వ్యవసాయ మార్కెట్‌లకు కమిటీలను, దేవాలయాలకు కమిటీలను, పార్టీలో మండలాల వారిగా కమిటీలను వేయడం జరిగింది. ఎమ్మెల్సీగా ఉన్న మూడు సంవత్సరాలలో కౌశిక్‌రెడ్డి మార్కెట్ కమిటీలను దేవాలయ పాలక వర్గాలను మీరు ఎందుకు వేయలేకపోయారో..? నియోజకవర్గ ప్రజలకు సమాదానం చెప్పాలని, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఎందుకు పేదలకు పంచలేకపోయారో..? పేదలకు చెప్పాలని ప్రణవ్ బాబు డిమాండ్ చేసారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుడు అధికారంలో ఉన్నప్పటికి ఎమ్మెల్సీగా ఈ నియోజకవర్గానికి మీరు తీసుకువచ్చిన నిధులన్ని, జరిగిన అభివృద్ధి పనులపై ఈ రెండు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధిపై తేటతెల్లం చేయడానికి సిద్ధంగా ఉండాలని ప్రణవ్ ఎమ్మెల్యే కౌశిక్‌కు సవాల్ విసిరారు. రాష్ట్రంలో 119మంది ఎమ్మెల్యేలలో మీరొక్కరు హైద్రాబాద్‌లో ప్రెస్‌మీట్‌లు పెట్టిన, ఉద్యమాలు చేసిన హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆత్మగౌరవం ప్రతి బింబంచేలా ఉండాలి. అలాంటిది పిచ్చి పట్టిన వాడిలాగా, పసిపిల్లవాడిలాగా నిరాదరణ అరోపణలు చేయడంపై నీ మానసిక స్థితి బాగలేదని, నీ స్థితిగతులపై నీ కుటుంబంలో ఎవరు పట్టించుకోకపోవడంతో నేనే స్వయంగా సైకిట్రాసిస్టు డాక్టర్‌ను సంప్రదించానని నీకు సిజోఫ్రెనియా అనే మానసిక జబ్బు బాధపడుతున్నాడని వైద్యులు వెల్ల డించినట్లు ప్రణవ్‌బాబు విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్రంలో ఆవినీతి గురించి, స్కాంల గురించి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. కాళేశ్వరంతో పాటు ఫోన్ ట్యాపింగ్‌లు, ధరణీ పేరుతో వేలాది ఎకరాల భూములు, లక్షల కోట్ల ఆస్తులు దండుకున్నారని, కేసిఆర్ ఇంట్లో పుట్టి పెరిగిన ఆడబిడ్డ కవిత. నిన్న గాక మొన్న వచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌లు డంకపథంగా చెప్పిన కౌశిక్‌రెడ్డి నీకు వినిపించడంలేదా..? అంటూ ప్రణవ్ బాబు సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి గౌరవం ఉంటే తాను మాట్లాడే ప్రతి మాటకు కట్టుబడి ఉండి, ఈ రెండేళ్లలో నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా తాను చేసిన అభివృద్ధి ఎమిటో..? వచ్చి హుజురాబాద్ ప్రజలకు చెప్పాలని రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెప్పడానికి కౌశిక్‌రెడ్డి వన్ టైం ఎమ్మెల్యేగా చరిత్రలో నిలిచిపోతావని ఒడితల ప్రణవ్ జోస్యం చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్గూరి కిరణ్, జమ్మికుంట మండల అధ్యక్షులు పర్శురామారావు, పట్టణ అధ్యక్షులు మేక తిరుపతి, ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, సీనియర్ నాయకులు నేరేళ్ల మహేందర్‌గౌడ్, సందమల్ల బాబు, వేముల పుష్పలత, పొనగంటి మల్లయ్య, సొల్లు బాబు, పుల్ల రాధ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లావణ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, ఇల్లందకుంట మండల అధ్యక్షులు పెద్ది కుమార్, ఖాజీపేట శ్రీనులతో పాటు వందలాది మంది పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుజురాబాద్ డివిజన్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవాలు..

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంతం 1948 సెప్టెంబర్ 17న ఆనాడు నిజాం పాలన నుండి విముక్తి పొందిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి సెప్టెంబర్ 17న తెలంగాణప్రజా పరిపాలన దినోత్సవంగా (తెలంగాణ ప్రజల పాలన దినోత్సవంగా) అధికారికంగా ప్రకటించడంతో ఈ మహోత్తర దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలో మున్సిపాలిటీ కార్యాలయాలు, ఎంపిపి కార్యాలయాలు, తహసిల్దార్ కార్యాలయాలు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో జాతీయ పతాకాలను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ జెండా ఎగురవేసారు. హుజురాబాద్ ఆర్డివో కార్యాలయంలో ఆర్డివో రమేష్‌బాబు, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ మహ్మద్ అయాజ్, జాతీయ పతాకాన్ని ఎగురవేయగా, హుజురాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో కమీషనర్ కెంసారపు సమ్మయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ఐదు మండలాల పరిధిలో ఎంపిడివో కార్యాలయాలలో, మండల అభివృద్ధి అధికారులు, తహసిల్దార్ కార్యాలయాలలో స్థానిక ఎమ్మార్వోలు, ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం నాటి నైజం ప్రభుత్వం నుండి విముక్తి పొందిన సెప్టెంబర్ 17వ తేదిని ప్రజాపాలన దినోత్సవంగా గుర్తించడం, సమగ్ర గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయని వారు అన్నారు.తెలంగాణ ప్రజలు పాలన దినోత్సవాన్ని ప్రజల భాగస్వామ్యంతో ప్రజలే స్థానిక కనీస అవసరాలను గర్తిస్తూ.. అధికార పాలన యంత్రాంగంతో మమేకం అవుతూ తమ వంతు సహాకారాలు అందించినప్పుడే.. సమగ్ర అభివృద్ధి సహాకారం అవుతుందని ప్రణవ్ అన్నారు. ప్రజాపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక ఆధ్వర్యంలో స్వచ్ఛ్ హుజురాబాద్ కార్యాక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కమీషనర్లు అయాజ్, సమ్మయ్యలు మాట్లాడుతూ స్వచ్ఛ్ హుజురాబాద్, జమ్మికుంట తయారు కావడానికి పట్టణ ప్రజల సంపూర్ణ సహాకారం అందించాలని వారు విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్, అదికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రజాపరిపాలన కార్యక్రమంలో మేనేజర్లు రాజిరెడ్డి, భూపాల్‌రెడ్డిలు పాల్గొనగా, దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొల్గూరి కిరణ్, జమ్మికుంట మండల అధ్యక్షులు పర్శురామారావు, పట్టణ అధ్యక్షులు మేక తిరుపతి, ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, సీనియర్ నాయకులు నేరేళ్ల మహేందర్‌గౌడ్, సందమల్ల బాబు, వేముల పుష్పలత, పొనగంటి మల్లయ్య, సొల్లు బాబు, పుల్ల రాధ, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు లావణ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, ఇల్లందకుంట మండల అధ్యక్షులు పెద్ది కుమార్, ఖాజీపేట శ్రీనులతో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజాపరిపాలన దినోత్సవాలలో పాల్గొని ఘనంగా నిర్వహించారు.

# హుజూరాబాద్ వార్త



## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడి జన్మదిన వేడుకలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పరిధిలో బుధవారం భారతీయ జనతా పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, తూర్పాటి రాజుల ఆధ్వర్యంలో భారత ప్రధాని మోడి 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని సాయిసదన్ మానసిక వికలాంగుల పాఠశాలలో మాజీ జెడ్పిటిసి శ్రీరాం శ్యాం, జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావుల ఆధ్వర్యంలో వికలాంగుల పాఠశాలలో కేకు కట్ చేసి, ప్రధాని నరేంద్రమోడి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జమ్మికుంట గాంధీచౌక్‌లో కేకు కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్‌రెడ్డి హజరైయ్యారు. ప్రధాని జన్మదినం సందర్భంగా బిజెపి పార్టీ శ్రేణులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న మరో వ్యక్తిని కాపాడిన వారమవుతామని, అన్ని దానాలకన్న రక్తదానం గొప్పదని తహసిల్దార్ కొనియాడారు. హుజురా బాద్‌లో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కేకు కట్ చేసి దేవాలయాలలో నరేంద్ర మోడి పేరున ప్రత్యేక అర్చనలు చేయించారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించి, 76యూనిట్ల రక్తం దానం చేసినట్లు బిజెపి పార్టీ శ్రేణులు వెల్లడించారు. భారత ప్రధానిగా మోది 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలపడం భారతీయులమంతా గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, ఎర్రం రాజు సురేందర్ రాజు, ఎదులాపూరం నరేందర్, బచ్చు శివకుమార్, గణేష్, స్వరూప ఉద్గుల మహేందర్, ఆసుపత్రి సూపరిడెంట్ నారయణరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బిజెపి నాయకులు బింగి కర్ణాకర్, గంగిశెట్టి ప్రభాకర్, రావుల వేణు, గంగిశెట్టి రాజులతో పాటు పలువురు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో.. అన్నదమ్ముల బతుకమ్మ ఆటలు..

ఇటు ప్రణవ్.. అటు నరేంద్ర..

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో మహాలయ పితృపక్షాలు నడుస్తున్న తరుణంలోనే బొడ్డెమ్మ ఆటలు దగ్గర పడుతున్న సమాయన 21వ తేదికి ముందే హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి ఇద్దరు బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ విద్యాసంస్థలో ముందస్తుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఏర్పాటు చేసిన బతుకమ్మ ఆటలలో పాలు పంచుకుని, అన్నదమ్ములుగా పిలుచుకునే ఒడితల ప్రణవ్‌బాబు, ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి బతుకమ్మ ఆటలు ఆడి, అందరి చూపులను ఆకర్షించారు. ఈ సందర్భంగా ప్రణవ్‌బాబు మాట్లాడుతూ బతుకమ్మ ఆట, పాటలు తెలంగాణ సంస్కృతికి, తెలంగాణ జీవనవిధానాలకు నిలువెత్తు దర్పణాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొలిపాక శంకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేక తిరుపతి, మహిళా అధ్యక్షురాలు పుష్పలత, ఖాజీపేట శ్రీనివాస్, పొనగంటి మల్లయ్యలతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పలువురు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త

# రామగుండం కమీషనరేట్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**-జాతీయ జెండా ఆవిష్కరించిన రామగుండం సిపి అంబర్ కిషోర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, అనంతరం జాతీయ జెండా ఎగురవేశారు. అధికారులు, సిబ్బందితో జాతీయ గీతాన్ని, రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి సిపి ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ కోసం పోరాడి సెప్టెంబర్ 17న ప్రజా పాలనలోకి వచ్చిన రోజు అని, ఇది తెలంగాణ ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోజని అన్నారు. ప్రజలపై జరిపే హింస పెరిగిపోవడంతో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమురం భీమ్ వంటి ఎంతోమంది పోరాటయోధులు పోరాటాలు సాగించారని, వీటన్నింటి దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రధాని



నెహ్రూ, ఉప ప్రధాని, హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్‌ల చొరవతో జనరల్ చౌదరి ఆధ్వర్యంలో సైనిక చర్య జరిపి, నిజాం ప్రాంతాన్ని భారత్‌లో కలపడం జరిగిందని, ఇందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపిలు ఎం.రమేష్, శ్రీనివాస్, ప్రతాప్, ఏఆ శ్రీనివాస్, ఆర్ఐలు వామన మూర్తి, శ్రీనివాస్, మల్లేశం, ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనా రెడ్డి, ప్రసాద్ రావు, రాజేశ్వర రావు తదితరులున్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే విజయరమణా రావు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



కాల్వ శ్రీరాంపూర్ వైపు వెళ్ళే రోడ్డు విస్తరణ పనులను అతి త్వరలో పూర్తిచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే విజయరామరావు పేర్కొన్నారు. అవసరమైన నిధులను సమకూర్చి రోడ్డు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఆర్అండ్ బి గదులను కూల్చివేసి వాటి స్థానంలో కొత్తగా రూ. 65 లక్షల నిధులతో చేపట్టిన గదుల నిర్మాణ పనులను, సుల్తానాబాద్ నుండి పూసల రోడ్డు సెంట్రల్ లైటింగ్ పనులను బుధవారం రోజున స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐబి చౌరస్తా నుంచి ఉన్న వాణిజ్య సముదాయ నూతన గదులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఐబి చౌరస్తాను విస్తరించి రోడ్డును వెడల్పు చేసేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ముందుకు వెళుతున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, నాయకులు దామోదర్ రావు, సాయిరి మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, కిషోర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హీ సేవలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

**రామగుండం ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణశ్రీ**

గోదావరిఖని, ప్రభాతవార్త:

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆమె జాతీయ పతాకం ఎగుర వేశారు. అనంతరం ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాం పాలన నుండి తెలంగాణ విముక్తి పొందిన రోజుని పురస్కరించుకొని ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వచ్ఛ భారత మిషన్‌లో భాగంగా ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్పొరేషన్ కార్యాలయం నుంచి పచ్చ జెండా ఊపి స్వచ్ఛత ర్యాలీని




ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, అకౌంట్స్ ఆఫీసర్ రాజు, టిపిఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, మెప్మా టిఎంసి మోనిక, సిఓలు, ఆర్పిలు, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవంగానే అధికారికంగా జరపాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిజెపి లక్ష్మీ నగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హనుమంతు గౌడ్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రజా పాలన దినోత్సవం పేరుతో నిర్వహిస్తూ తెలంగాణ చరిత్రను కాంగ్రెస్ పార్టీ వక్రీకరిస్తుందని, ఇది హేయమైన చర్య అని అన్నారు. ఆపరేషన్ పోలో పేరుతో సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం నిరంకుశత్వ పాలనను మెదలు వంచిన రోజుగా తెలంగాణ విమోచన దినోత్సవం గానే అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండపర్తి సంజీవ్ కుమార్, క్యాతం వెంకటరమణ, కోమల్ల మహేష్, అయిత పవన్, గుండెబోయిన భూమయ్య, మచ్చ విశ్వాస్, మాదరబోయిన రాకేష్, కన్నూరి భాస్కర్, కోదూరి రమేష్, తడగొండ నరసయ్య, సిరిశెట్టి మల్లేష్, శ్యామ్ పటేల్, వంగ రవి, బుంగ మహేష్, రాజ్ కుమార్, చెన్నూరి రమేష్, డబ్బేట కిరణ్, మియాపురం నాగరాజు, సాయి పవన్, ఈర్ల శంకర్, మురళి, అభి గౌడ్, మామిడి వీరేశం, బొడ్డుపల్లి రంజిత్, బంగారి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత మనందరి బాధ్యత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



స్వచ్ఛత మనందరి బాధ్యతని సింగరేణి ఆర్జీ 2 ఎస్ఓటుజిఎం ఎం.రాముడు అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని జిఎం కార్యాలయంలో బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఆర్జీ 2 ఏరియాలో స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్ జిఎం ఆఫీస్ సిబ్బందితో స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ మహేందర్, అధికారులు పి.అరవిందరావు, మురళీకృష్ణ, ధనుంజయ్, సంతోష్ కుమార్, సునీత, అశ్విని, ఎస్.సాధన్, శరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

## హోటల్‌పై చర్యలపై తీసుకోవాలని కమిషనర్‌కు ఫిర్యాదు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి 11వ వార్డు పరిధి రంగంపల్లి ప్రధాన రహదారి పక్కన ఉన్న తాజ్ హోటల్ నిర్వహకులపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌కు స్థానికులు బుధవారం ఫిర్యాదు చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా, అపరిశుభ్ర వాతావరణంలో తినుపదార్థాలను తయారు చేస్తున్నారని, హోటల్ నుండి వెలువడుతున్న వ్యర్థాలను రోడ్డుపైకి మరలిస్తున్నారని తెలిపారు. అంతేగాకుండా మున్సిపల్ రోడ్డును ఆక్రమించుకొని హోటల్ సామాను ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. కట్టెల పొయ్యి వినియోగించడం వల్ల వచ్చే పొగ గృహ సముదాయాల్లోకి చేరి స్థానికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఈ విషయంపై హోటల్ నిర్వాహకులకు పలుమార్లు తెలిపినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో కాలనీవాసులు వెంకటేష్, అన్నపూర్ణ, లక్ష్మి, కుపేందర్, తదితరులున్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయ రమణా రావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17 విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ కౌన్సిలర్లు తూముల సుభాష్, సందనవేనా రాజేందర్, మస్రత్, బొంకూరి అవినాష్ తదితరులున్నారు.



# ప్రజా ప్రభుత్వంలో పరుగులు పెడుతున్న సంక్షేమం

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త,** ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంలో సంక్షేమం పరుగులు పెడుతుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు ఈ సందర్భంగా ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల వరకు 50 కోట్ల నిధులతో డబుల్ రోడ్డు మంజూరు అయ్యిందని రాష్ట్ర వాటాగా 40!! ఇవ్వాలని ముఖ్యమంత్రి దృష్టికి రోడ్లు భవనాల శాఖ మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళగానే నిధులను మంజూరు చేశారని తెలుపుతూ కృతజ్ఞతలు తెలిపారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు కూడా కృతజ్ఞతలు తెలిపారు అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా అధికార ప్రతినిధి కొట్టె అశోక్ మాజీ వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి ్మ చందు నాయకులు పురం రాజేశం ముద్దం తిరుపతి గౌడ్ గుర్రం రమేష్ గౌడ్ సంభోజి సునీల్ తోడేటి విద్యాసాగర్ కునమల్ల రాజశేఖర్ మావురం రాములు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలి

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి ప్రభాతవార్త,



విద్యార్థులు ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని విద్యారంగంలో రాణించి ఉన్నతులుగా ఎదగాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సూచించారు ఈ మేరకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి చెట్టుపల్లి సింధు చేతిరాత పోటీలలో జిల్లాస్థాయిలో మతమ స్థానం కైవసం చేసుకోవడంతో ఆ విద్యార్థిని ని ప్రత్యేకంగా అభినందించి సన్మానించి మాట్లాడారు 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని కోరారు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కలలను సాకారం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్ ఉపాధ్యాయులు యామ తిరుపతి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు నాయకులు పెరుమండ్ల గంగయ్య గౌడ్ కొట్టె అశోక్ ముని గాల చందు గౌడ్ గుర్రం రమేష్ గౌడ్ పురం రాజేశం మునగాల రాజేందర్ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేను కలిసిన చెర్లపల్లి(ఎన్) గ్రామస్తులు

**గంగాధర, ప్రభాత వార్త:** గంగాధర మండలం చెర్లపల్లి(ఎన్) గ్రామస్తులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గంగాధర మండలం మధుర నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నారాయణ పూర్ రిజర్వాయర్ క్రింద చర్లపల్లి లో 40 ఇండ్లు, వ్యవసాయ భూము లు ముంపునకు గురవుతున్నట్లు గ్రామస్తులు ఎమ్మెల్యేకు వివ రించారు. ప్రభుత్వం తరపున పరిహారం అందజేసి ఆదుకోవాలని కోరారు. నారాయణపూర్ రిజర్వాయర్ క్రింద ముంపునకు గురవుతున్న నిర్వాసితులకు పరిహారం అందేలా చూస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా కల్పించారు.



# ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,

భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగాచొప్పదండి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 50 కోట్ల నిధులతో అర్నకొండ నుండి మల్యాల వరకు 35 కిలోమీటర్ల డబల్ రోడ్



మంజూరు చేసిన నరేంద్ర మోడీ కేంద్ర మంత్రి బండి సంజయ్ లకు కృతజ్ఞతలు తెలిపారు సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ ,జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివశంకర్, బీసి మోర్చా అధ్యక్షులు బొడిగె సురేష్, అనూష్,సులువ సంతోష్,ప్రశాంత్,అర్ధవెల్లి శ్రీను, పూదరి మధు,బొడిగె ఆదిత్య,జాగిరి రాజేందర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే

మేడిపల్లి సత్యం



**గంగాధర,ప్రభాత వార్త:** గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన కొట్టపల్లి స్రవంతి అనే మహిళ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఇటీవల మరణించింది. స్రవంతికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారు. సామాజిక మాధ్య మాల ద్వారా స్రవంతి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతితో మాట్లాడి కుటుంబాన్ని ఆదు కోవాలని కోరారు. దీంతో ప్రభుత్వం తరపున రూ. 50 వేలు మంజూ రు కాగా స్రవంతి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చెక్కును అందజేశారు. ఆపదలో ఉన్న తమ కుటుంబాన్ని ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులందరికీ సంక్షేపతకాలు

## అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

**చొప్పదండి ప్రభాత వార్త,** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ అన్నారు ఈ మేరకు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మార్కెట్ యార్డులో జెండా ఎగరవేసి ఆయన మాట్లాడారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు అభివృద్ధికి ముందు వరుసలో ఉంది అని అన్నారు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో నియోజకవర్గం కట్టుకుంటున్న లబ్దిదారుల్లో ఆనందం వెల్లి విరుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ డైరెక్టర్లు పెరుమండ్ల రవీందర్ ఈర్ల స్వామి గోస్కుల కొమురెల్లి ఈ అంశాన్ని సాంబయ్య గ్రీన్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లూరి ఆనందం వ్యాపారస్తులు పెద్ది లక్ష్మీకాంతం తొడుపు నూరి లక్ష్మీకాంతం తొడుపు నూరి సత్తన్న నల్మచ్ విజయ్ కుమార్ మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు





# ఎమ్మెల్యే మేడిపల్లి చిత్రపటానికి పాలాభిషేకం

చొప్పదండి ప్రభాతవార్త,



మండలంలోని ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 50 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ రోడ్డు నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న చొప్పదండి మండల ప్రజలకే కాకుండా నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న దర్శనానికి ప్రయాణ భారం తగ్గుతుందన్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ , కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మండల కాంగ్రెస్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ వైస్ చైర్మన్ రాజేందర్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజాలాపురం చందు నాయకులు పురం రాజేశం గుర్రం రమేష్ గౌడ్ మునిగాల చందు గౌడ్ కడారి శంకర్ కునమల్ల రాజశేఖర్ కొట్టే అశోక్ మోరం రాములు ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కన్నుల పండువగా శోభాయాత్ర



**గంగాధర,ప్రభాత వార్త:** దైవిక వాస్తుశిల్పి, విరాట్ శ్రీ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని గంగాధర మండలంలోని విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణులు స్థానిక హనుమాన్ ఆలయం నుండి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం వరకు విశ్వకర్మ చిత్రపటాన్ని శావాపై భక్తిశ్రద్ధలతో, భజన కీర్తనలతో కన్నుల పండువగా శోభాయాత్ర నిర్వహించారు.!!శ్రీ పోతులూరి గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో అఖండ దీపారాధన, విశ్వకర్మ భగవానునికి ఫాల పంచామృత అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.!!అనంతరం స్వామివారికి పూలు పండ్లు నైవేద్యం నివేదించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం మండల అధ్యక్షులు ఎర్రోజు ప్రసాద్, మనమయ సంఘం మండల అధ్యక్షులు బుచ్చయ్య, కొత్తపల్లి సత్యనారాయణ, విశ్వకర్మ ఐక్య సంఘం మండల అధ్యక్షులు పాములపర్తి రవీంద్ర చారితో పాటు కట్ట నరసింహాచారి, కనపర్తి శ్రీనివాస్, బెజ్జంకి చంద్రమోళి, వెగ్గళం కృష్ణ, గాలిపెల్లి గంగాచారి, శ్రీరామోజు మధు, వెగ్గళం ప్రవీణ్, కుంభోజి శంకర్, కొత్తపల్లి దయాసాగర్, శ్రీనివాస్, శ్రీధర్, వేములవాడ గోపాల్, వెంకటస్వామి, పాములపర్తి రామస్వామి, సంతోష్, బ్రహ్మయ్య, శ్రీ రామోజు లక్ష్మణాచారి తదితరులు ఉన్నారు.

వేములవాడ వార్త

# చందుర్తిలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

చందుర్తి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:

భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిపారు . ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు విజేందర్, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ మార్త సత్తయ్య లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ సెప్టెంబర్ 17ను తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవంగా జరుపుకుంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీకి భర్త్ డే గిఫ్ట్ గా ఇవ్వాలని ఇందుకు ప్రతి ఒక్క కార్యకర్త బిజెపి గెలుపుకు కృషి చేయాలని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు లోకోజి సతీష్, రాజశేఖర్, షిరిడి మల్లేశం, చిలుమల



హనుమాయ్య చారి, చింత కుంట గంగాధర్, శ్రీనివాస్, ఎగుమంటి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఎడమల శ్రీనివాస్ రెడ్డి, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, కొక్కుల నరేష్,మర్రి రాజు, కూసుంబ లింగరావు, చింతకుంట గంగాధర్, తిరుపతి నాయక్, శ్రీనివాస్, పందిరి సురేష్ మహేష్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

– పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడలోని భగవంతు రావు నగర్‌లో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి మంజూరు అయిన 6లక్షల ప్రొసీడింగ్ కాపీని సంఘ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల దైవ దర్శన యాత్ర

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం టిఎస్ఆర్‌టిసి ఎండి విసి సజ్జనర్ టూర్ ప్యాకేజ్ వారి సౌజన్యంతో వేములవాడలోని మహిళలు దైవదర్శన యాత్రకు వెళ్లడం జరిగింది టూర్ ప్యాకేజీలో భాగంగా వేములకొండ గుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించు కున్నారు. ఏకాదశి సందర్భంగా ఈ యాత్ర చేపట్టామని ప్రతాప చందన మహిళలు తెలియజేశారు. అలాగే యాదగిరి లక్ష్మీనరసింహస్వామి, స్వర్ణ గిరి,సురేంద్రపురి మొదలగు దేవాలయాలను దర్శించుకున్నారు ఇందులో భాగంగా ప్రతాపచందన మాట్లా డుతూ టి ఎస్ ఆర్ టి సి టూర్ ప్యాకేజ్ అతి తక్కువ ధరలో ఇన్ని దేవాల యాలు దర్శించుకోవడం వారి అదృష్టంగా భావించారు ఇందుకు టీఎస్ఆర్టీసీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే వేములవాడ ప్రజలు టిఎస్ఆర్టిసి ప్యాకేజ్ ఉపయోగిం చుకోవడం పట్ల డిపో మేనేజర్ శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.

## కోనరావుపేటలో ప్రజా పాలన దినోత్సవం

**ప్రభాతవార్త కోనరావుపేట:** కోనరావుపేట మండల కేంద్రంలో ని తాసిల్దార్. మండల పరిషత్ కార్యాలయాల్లో పోలీస్ స్టేషన్ తో పాటు అన్ని గ్రామపంచాయతీల్లో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. రాచరిక వ్యవస్థనుండి తెలంగాణ రాష్ట్రంవిముక్తి పొందిన సందర్భంగా ప్రజాపాలన దినోత్సవం అన్ని గ్రామాల్లో జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వరలక్ష్మి ఎంపీడీవో శంకర్ రెడ్డి పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక అధికారులు కార్యదర్శులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ దేశానికి 1947లో స్వతంత్రం వచ్చినప్పటికీ సెప్టెంబర్ 1948 సెప్టెంబర్ 17న తెలంగాణకు విముక్తి కలిగి విమోచన దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా జరపకపోగా, ప్రజా పాలన దినోత్సవంగా జరపటం సిగ్గు చేటని అన్నారు. కేవలం ముస్లిం ఓట్ల గురించి ఓటు రాజకీయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెరియార్ రామస్వామి నాయకర్ ఆశయాలను కొనసాగించాలి

ప్రభాతవార్త కొనరావుపేట:

భారతదేశ నాస్తిక విప్లవ నేత , బహుజన రాజకీయ, సామాజిక, ద్రావిడ ఉద్యమ సూర్యుడు, సామాజిక విప్లవ కారుడు ఇవీ పెరియార్ రామస్వామి నాయకర్ గారి 146 జయంతినీ సుద్దాల లో ఘనంగా నిర్వించారు ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న అసమానతలను, నిచ్చెన మెట్ల కులవ్యవస్థను మరియు బ్రాహ్మణ సంస్కృతి కి వ్యతిరేకంగా ఉద్యమించి బడుగు బలహీన వర్గాలను చైతన్యపరిచి కులం లేదు, మతం లేదు మనుషులంతా ఒక్కటే అని చాటి చెప్పిన మహనీయుడు పెరియార్ రామస్వామి నాయకర్ అని అన్నారు ..తను ఎదుర్కొన్న సంఘటాలనుండి దక్షిణ భారత ప్రజలను రక్షసులుగా చిత్రీకరిస్తూ వారిని మనుషులక్కు చూడటం లేదని వారి ఆధిపత్యానికి వ్యతిరేఖంగా సమానత్వ స్థాపన కోసం ఆత్మ గౌరవా ఉద్యమాన్ని ఉధృతం చేసి ద్రావిడ ప్రజల్లో రాజకీయ చైతన్యం చేసి అధికారం కోసం ద్రావిడ కాజకం అనే పార్టీ నీ స్థాపించి అధికారాన్ని అందించిన గొప్ప నాయకుడు అని అన్నారు...నేటి బహుజన యువత మేధావులు పెరియార్ రామస్వామి ఆశయాలకు అనుకూలంగా సమ జాములో మతము ముసుకులో ఉన్న ముడత్వాన్ని విడిచి పెట్టి ఆత్మగౌరవ పోరాటాలను స్ఫూర్తి గా తీసుకొని అగ్రవర్ణ కులాలు ఆధిపత్యంలో నలుగుతున్న బహుజన కులాలను ఆర్థిక ,సామాజిక అసమానతల నుండి విముక్తికి చేసి రాజ్యాధికారం అందుకునేలగా పోరాడాలని అన్నారు... తమిళ నాడు లో పెరియార్ రామస్వామి ఇచ్చిన రాజకీయా చైతన్యం తో ఆ రాష్ట్ర లో ఇప్పటి వరకు అగ్రకులలకు అవకాశం ఇవ్వకుండా బహుజన కులాల రాజ్యాన్ని ఎలుతున్నారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎర్రవెల్లి విజయ్ దొబ్బల స్వామియేలు జిన్నా అనిల్, ఉప్పుల గంగయ్య ఎర్రవె ప్రసాదు, సందీప్,దొబ్బల నరేష్ ,దండు ప్రభాకర్, మసం జనార్ధన్ దొబ్బల సంజీవ్, దేవయ్య, అలవాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రజపాలన దినోత్సవం

-సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల వ్యాప్తంగా తెలంగాణ ప్రజపాలన దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ఆకుల గంగారాం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రుద్రంగి పోలీస్ స్టేషన్ లో ఎస్సై బి శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పుష్పలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో గ్రామశాఖ అధ్యక్షుడు సామా మోహన్ రెడ్డి జాతీయ పతాకాన్నిఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగంమహేష్,ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గడ్డం స్వామి, కొమురె శంకర్, దయ్యాల కమలాకర్, కేసిరెడ్డి నర్సరెడ్డి, గండి నారాయణ, పల్లి గంగాధర్, మాడిశెట్టి అభిలాష్ లతో పాటునాయకులు, మహిళ సంఘాల సభ్యులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో ఘనంగా తెలంగాణ విమోచనా దినోత్సవం

-మండల అధ్యక్షుడు కర్ణావత్తుల వేణు

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి మండల కేంద్రంలోని బిజెపి ఘనంగా తెలంగాణ విమోచనా దినోత్సవం జరుపుకున్నారు.ఈ సందర్భంగా రుద్రంగి బిజెపి పార్టీ మండఅధ్యక్షుడు కర్ణావత్తుల వేణు జాతీయ జెండాఆవిష్కరించి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన తర్వాత సెప్టెంబర్17 తెలంగాణ విమోచన దినోత్సవన్నిఅధికారికంగా ప్రభుత్వ కార్యాలయాల్లోజరుపుతామని చెప్పి ఇప్పుడు మాటతప్పడంసరికాదని అన్నారు. ఎంఐఎం పార్టీకి భయపడి కాంగ్రెస్ ప్రభుత్వంవిమోచన దినోత్సవన్ని ప్రజాపాలదినోత్సవంగా జరుపుతోందని అన్నారు.కాంగ్రెస్‌ప్రభుత్వం జరిపేది ప్రజాపలన దినోత్సవం కాదని ప్రజా వ్యతిరేక దినోత్సవం అనిఎద్దేవా చేశారు. వీరనారి తెలంగాణ ఉద్యపోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ విగ్రహానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం విశ్వగురువు దేశ ప్రధానినరేంద్రమోడీ పుట్టినరోజు సందర్భంగా ఆయపేరుపై శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలోప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులునాటారు. నరేంద్ర మోడీ ఇలాంటి పుట్టినరోజువేడుకలు మరెన్నో జరుపుకోవాలనికోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అల్లూరి అశోక్ రెడ్డి, పడాల గణేష్, రాసూరు నర్సారెడ్డి, ఉపాధ్యక్షులు గండి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు భూక్య నరేష్, ట్రెజరర్ తాళ్లపల్లి బాలకిషన్ రావ్, ప్రధాన కార్యదర్శి మల్యాల శ్రీనివాస్, దర్శనం లింగయ్య, నెవురు కిషన్, పండుగ గంగాధర్, బసని దయానందం, కోశాధికారి బలగం శ్రీధర్, లొావుద్య శ్రీనివాస్, అక్కెనపల్లి నర్సింగరావు, గ్యాస్కంటి వెంకటి, మోతె నితిన్, గడ్డం గణేష్, కాసోజు వంశీ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిది

-కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం,

మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

ముత్తారం, ప్రభాతవార్త:



దుద్దిళ్ల కుటుంబం గురించి మాట్లాడేటప్పుడు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ హెచ్చరించారు. ముత్తారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు రాజకీయ బిక్ష పెట్టాడన్న విషయం పుట్ట మధు గుర్తుంచుకోవాలన్నారు. పుట్ట మధూకర్ శ్రీపాద రావు విగ్రహాలను కుల్చుతామని మాట్లాడటం సిగ్గు చేటని, దమ్ముంటే ఒకసారి శ్రీపాద రావు విగ్రహాన్ని ముట్టుకొని చూడని హెచ్చరించారు. స్వర్గీయ శ్రీపాద రావు మూడు సార్లు, మంత్రి శ్రీధర్‌బాబు ఐదు సార్లు గెలిచి మంథని నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, కేవలం ప్రజల్లో ఉనికిని చాటుకోవడానికి పుట్ట మధూకర్ దుద్దిళ్ల కుటుంబంపై పిచ్చిపిచ్చి మాట్లాడుతున్నారని, మరోసారి అలాగే మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కతట్ల వినీత్, పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ డైరెక్టర్ బోలినేని బుచ్చంరావు, ముత్తారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడవేన సంపత్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మాజీ సర్పంచులు తూటి రజిత రఫీ, తాటిపాముల వకులరాణి శంకర్, ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కోల విజయ్, నాయకులు కుక్కల చందు, అమ్ము వెంకటస్వామి, గుడి కొండల్ రెడ్డి, కసిఒజ్జుల చారి, అల్లం దేవేందర్ రెడ్డి, తోడేటి శశి కుమార్, ఆకోజు అశోక్, లక్కం రాజు, పసునూటి శంకర్, మాదాసి రవీందర్, కల్వచర్ల రాజకుమార్, చొప్పరి సదయ్య, భోగం అశోక్ తదితరులున్నారు.

# మంథని వార్త

## మంథని లో వైభవంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

మంథని ప్రభాతవార్త:



విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని బ్రహ్మంగారి దేవాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలు విశ్వబ్రాహ్మణలు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాన్ని సుందరంగా అలం కరించారు. దేవాలయం ఆవరణలో విశ్వబ్రాహ్మణ వేద పండితుల ఆధ్వర్యంలో హోమ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం విశ్వకర్మ శోభాయాత్రను అత్యంత వైభవంగా ఆనందోత్స వాల తో నిర్వహించారు. సందర్భంగా భక్తులు కోలాటాలు భజనలు చేశా రు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి దేవాలయం కమిటీ చైర్మన్ వంగల తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి మియాపూర్ సదానందం, ఉపాధ్యక్షులు జంబోజు రాజేశం, కోశాధికారి రాజేందర్, సహాయ కార్యదర్శి వీరు, కాయితోజు రజినీకాంత్, సభ్యులు సదానందం, కొమురోజు రాజు తో పాటు తంగళ్ళపల్లి మధుకర్, వెలకంటి పురుషోత్తం, స్వర్ణకార సంఘం అధ్యక్షులు మోదుంపురం విజయ్ కుమార్, సిరికొండ నాగన్న, ఆలయ అర్చకులు భద్రయ్య స్వామి, జంబోజు సమ్మయ్య, ప్రవీణ్, బోగోజు రమేష్ తో పాటు అధిక సంఖ్యలో విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంథని ప్రభాతవార్త:



మంథనిలో కాంగ్రెస్ నాయకులు దొంగల్లా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇంటి పై దాడి చేయడం సిగ్గుచేటని టిఆర్ఎస్ నాయకుడు తగరం శంకర్ లాల్ మండిపడ్డారు. బుధవారం మంథని అంబేద్కర్ చౌరస్తాలో పుట్ట మధు ఇంటి ముందు కాంగ్రెస్ నాయకులు ధర్నా చేసినందుకు నిరసనగా అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ నాయకులు పాలకులుగా కొనసాగుతున్న ఇప్పటికీ ఏ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టిన చరిత్ర లేదని ఆయన మండి పడ్డారు.నేడు ప్రపంచ మేధావి అంబేద్కర్ గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లినట్లు ఉందని ఆయన అన్నారు. నాయకులు లేనప్పుడు ఇంటి ముందు ధర్నా కార్యక్రమం దొంగల్లా చేయడం కాదని తాము వారం రోజులు అక్కడే ఉంటామని దమ్ము ధైర్యం ఉంటే వచ్చి ఇప్పుడు ధర్నా చేయాలని ఆయన సవాలు విసిరారు.పోలీసులు రాజ్యాంగ బద్ధంగా ఉద్యోగాల్లో చేరారని అలాంటివారు పార్టీలకు వత్తాసు పలకడం సబవుకదన్నారు. ఏ రాజకీయ నాయకుడు ఇస్తేనో పోలీసుల ఉద్యోగాలు రాలేదని చదువుకొని రాజ్యాంగబద్ధంగా వచ్చిన ఉద్యోగాలను రాజకీయ నాయకులకు వత్తాసు పలకకుండా కొనసాగించాలని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకుని దొంగల్లా కాకుండా. దొరల ముందుకు రావాలని ఆయన అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏగోలపు శంకర్ గౌడ్ , కన్నవైన శ్రీనివాస్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కుమార్,రాజు గౌడ్, ఆకుల రాజబాబు, మిరియాల ప్రసాదరావు, మంథని లక్ష్మణ్, మబ్బు ఒదమ్మతో పాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల స్థూపానికి నివాళులు

మంథని రూరల్ ప్రభాతవార్త:



తెలంగాణ ప్రజా పాలన దినోత్స వం సందర్భంగా బుధవారం స్వాతంత్ర సమరయోధులు స్మారక స్తూపానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో మంథని ప్రాంతానికి చెందిన స్వాతంత్ర సమరయోధుల పాత్ర చాలా కీలకమన్నారు కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో మండలంలోని గుంజపడుగు గ్రామంలో స్వతంత్ర సమరయోధుల స్వతంత్ర సాఫల్య స్థూపం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్ కాచే, కొత్త శ్రీనివాస్, కొండా శంకర్, శ్రీకాంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారంలోని శ్రీ సరస్వతి విద్యాలయంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న బందెల సతీష్ మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యాడు. మంగళవారం ముత్తారం తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఇఓ హరిప్రసాద్ ఉత్తమ ఉపాధ్యాయుడు బందెల సతీష్‌ను ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన సతీష్‌ను పాఠశాల యాజ మాన్యం, తోటి ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్ కేసరి, సరస్వతి విద్యాలయం కరస్పాండెంట్ రాపెల్లి అశోక్, ప్రధానోపాధ్యాయులు గడెనవేని రమేష్ తదితరులున్నారు.

## సామాజిక విద్య శాఖ తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి

మంథని ప్రభాతవార్త:



మంథని సామాజిక వైద్యశాలను సీనియరు సివిల్ జడ్జీ వి.భవానీ బుధ వారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న వైద్య సేవలను, పరిసరాల పరిశుభ్రత,మందుల సరఫరాల, మందుల గడువు తేదీలను పరిశీలిచారు. ఆసుపత్రి నుండి వివరాలు అడిగి తెలుసు కున్నారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్ వెంకన్న, ఆస్పత్రి సూపరిం డెంట్ డా. రాజశేఖర్,వైద్య సిబ్బంది ఉన్నారు.

## మహిళలకు వైద్య పరీక్షలు

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా ముత్తారం ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో బుధ వారం మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు మహిళలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. మహిళలు, యువతులు రక్తహీనతకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది బొల్లం దీప్తి, లావణ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అడవి శ్రీరాంపూర్ నిర్మాణం పనులు ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంభం అయ్యాయి. బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులకు హౌసింగ్ ఎఇ అంకూష్ వలీ ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 33 ఇండ్లు మంజూరు కాగా, 10 ఇండ్లకు ముగ్గు పోసి నిర్మాణం పనులను మొదట చేపట్టినట్లు తెలిపారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకుంటే బిల్లులు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మంథనిలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

మంథని ప్రభాతవార్త:

ప్రజా పాలన దినోత్స వం పురస్కరించుకొని బుధవారం మంథని మున్సి పల్ కార్యాలయములో జాతీయ జెండాను మున్సి పల్ కమీషనర్ వెంకన్న ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధించిన విజయాలను వివరించారుఈ కార్యక్రమములో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మున్సి పల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలి

## పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకమల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని రామ్భద్రుని పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లోక మల్లారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి పార్టీ అభ్యర్థులను గెలిపిం చాలని కోరారు. రాబోయే రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీని బలోప్నేత చేయడానికి ప్రతి ఒక్కరు ఒక సైనికుడిగా పనిచేస్తూ ఎవరి గ్రామంలో వారు మాజీ మంత్రి ఈశ్వర్ మన గ్రామం కోసం ఇచ్చిన నిధులను, మనం చేసిన అభివృద్ధిని చూపిస్తూ, రానున్న ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో



గెలిపించాలని కోరారు. సమావేశంలో నాయకులు కోరుకంటి రాజేశ్వరరావు, బోల్లవేణి మల్లయ్య, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, కరుణాకర్ రావు, భాస్కర్ రెడ్డి, తిరుపతి నాయక్, ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, ఉప్పలంచ లక్ష్మణ్, మ్నుద్ద మల్లేశం, రాచకొండ ఆనందం, మడిగల తిరుపతి, నాగుల రాజశేఖర్ గౌడ్, కాసెట్టి వీరేశం, వెల్మ సత్యనారాయణ రెడ్డి, గోలి సంజీవరెడ్డి, విజయ్ యాదవ్, అంజిరెడ్డి, చిలుక రాజిరెడ్డి, కిష్టయ్య, లక్ష్మణ్, మల్లవ్వ, లచ్చువ్వ, వజ్రవ్వ, లలిత, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ జన్మదినం..యువకుల మెగా రక్తదానం

ఎండపల్లి ప్రభాతవార్త:

భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ 75 వ జన్మదినోత్సవం సందర్భంగా రాజారాంపల్లి లోని ఎస్సార్ కల్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఎండపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది, కార్యకర్తలు యువకులు, అభిమానులు అశేషంగా తరలివచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా రక్తదానం చేశారు , ఈ సందర్భంగా నిర్వాహకులు బీజేవైఎం నేతలు మాట్లాడుతూ, ప్రపంచం గర్వించదగ్గ నాయకుడు మన భారత దేశ ప్రధానమంత్రి మోడీ అని, అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశంలో ఎన్నో సంస్కరణలు చేసి ప్రపంచ దేశాల జాబితాలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టారని వారు తెలిపారు, అనంతరం కులవృత్తుల వారినీ ఘనంగా సన్మానించడం జరిగింది ,ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు మండల భాజపా



పార్టీ అధ్యక్షులు రావు హనుమంతరావు బీజేవైఎం ఎండపల్లి మండల శాఖ అధ్యక్షులు జక్కుల సాగర్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శులు, మోర్చాల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శి, పొన్నం నరేష్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు అమరగొండ దివాకర్ , వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు యువకులు ,అభిమానులు పాల్గొన్నారు,

## గ్రామ గ్రామాన ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రజా పరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎండపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గల గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ కార్యదర్శులు, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఏ అనిల్ కుమార్, ఎంపిడిఓ కార్యాలయంలో యు నరేష్ కుమార్, అలాగే గుల్లకోట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా స్వామిక పాలన శకం ఆరంభమైన సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన మహనీయులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుల్లకోట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, కారోబార్, వెంకటేష్, నాయకులు బిసగోని సత్యం, భూసారపు భూమ య్య, అమర గొండ సత్యనారాయణ, గొల్లపల్లి మల్లేశం, బిసగొని తిరుపతి, పొన్నం రాజయ్య, గుండ మహేష్, చందు, నాగరాజు, గ్రామస్తులు యువత, పాల్గొ న్నారు. మండల వ్యాప్తంగా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు. కారొబార్లు నాయకులు, యువత ప్రజలు, పాల్గొన్నారు,

## ఈనెల 18, 26న ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

ఈనెల 18, 26 తేదీలలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించనున్నట్లు వైద్యాధికారి డాక్టర్ నరేష్ తెలిపారు. ఈ క్యాంపులలో అన్ని వ్యాధులకు పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందిస్తామని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేక హెల్త్ క్యాంపులలో పరీక్షలు చేసుకునేవారు ఆధార్ కార్డు తమ వెంట తీసుకోని రావాలని కోరారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణం తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజా పాలన దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ధర్మపురి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే బిజెపి ఆధ్వర్యంలో స్థానిక బిజెపి నాయకులు జాతీయ విమోచన దినోత్సవం పేరుతో స్థానిక గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఎగురవేసి భారతదేశానికి అనుకూలంగా నినాదాలు చేశారు.

## ఘనంగా పీఎం మోడీ జన్మదిన వేడుకలు

ప్రభాతవార్త, పెగడపల్లి:



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌర స్తాలో కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. రాజరాజేశ్వర రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మెగా రక్తదాన శిబిరంలో 30 మంది కార్యకర్తలు రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్ కన్నం అంజయ్య, మండ లాధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్‌రెడ్డి ,ప్రధాన కార్యదర్శిలు పిల్లి శ్రీనివాస్, నలవాల తిరుపతి, నాయకులు ధనికల నవీన్, మర్రి పెల్లి సత్యం, కట్ట మహేష్, జక్కుల హరీష్, చింతకింద అన సూర్య, గంగుల కొమురెల్లి, సంకిటి రవీందర్ రెడ్డి, సతీష్ రెడ్డి ,తోడేటి గట్టయ్య, షేర్ అంజయ్య, కొత్తూరి బాబు, అంకమల్ల అనిల్, కోట మల్లేశం, సాయిల తిరుపతి, అజ్మీర తిరుపతి నాయక్, కడారి జనార్ధన్, తడగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి



ఎండపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఏఎంసి చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు, ప్రత్యేక క్యాంపులో ఓపీలో భాగంగా చెవి, ముక్కు, గొంతు, నిపుణులైన వైద్యులు రావడం జరిగింది, దానితోపాటు 14 రకాల ఆరోగ్య సూచికల మీద టెస్ట్ లు చేయడం జరిగింది, ఇందులో 85 మంది మహిళలకు, ఆరోగ్య సేవలు అందించడం జరిగింది, అలాగే రాబోయే 22వ తేదీ రోజున స్త్రీల వైద్య నిపుణులు, అంబారిపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం జరుగుతుందని ఆరోగ్య సమస్యలు ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ లవ కుమార్ డాక్టర్ శ్రావణ్, డాక్టర్ షమీనా, డాక్టర్ అంజన, డాక్టర్ విజయ్, అలాగే సూపర్వైజర్ మనోరమ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, స్టాఫ్ నర్సులు సరోజన, విజయ ,సుమలత, ఫార్మసిస్ట్ నజియా, శేఖర్, అలాగే ఆశా వర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీ వో శ్రీనివాస్ రెడ్డి, తాసి ల్దార్ కార్యాల యంలో నయాబ్ తాసిల్దార్ లాస్య శ్రీ, మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ బుర్ర రాములు గౌడ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై కిరణ్ కుమార్, ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం ఆవరణలో నీటిమడుగులు.. ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వర్షపు నీరు నిలిచి నీటిమడుగులు ఏర్పడడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు వర్షం కురిసిన బస్టాండ్ ఆవరణలో పలుచోట్ల నీరు నిలుస్తుండడంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో ద్విచక్ర వాహనాలు నిలిపి ఉంచే ప్రదేశంలో నీటిమడుగులు కుంటలను తలపించేలా ఉండడంతో ప్రయాణికులు తమ ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయడంలో ఇబ్బందులు పడుతున్నారు. అలాగే పలు చోట్ల నీరు నిలిచి ఉండడంతో దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బస్టాండ్ ఆవరణలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# మహిళ ఆరోగ్యంతోనే దేశ అభివృద్ధి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



మహిళ ఆరోగ్యంగా ఉంటేనే తన కుటుంబం తద్వారా దేశం అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. "స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్", 8వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలను దేశంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోనూ ఈ వర్చువల్ ప్రారంభోత్సవం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా బుధవారం నుండి వచ్చే నెల రెండు వరకు అన్ని జనరల్ ఆసుపత్రుల్లో క్యాంపులు నిర్వహించి మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నారు. ప్రారంభ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళ తన ఆరోగ్యం పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహిళ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో జిల్లాలో " ఆరోగ్య మహిళ" కార్యక్రమాన్ని రెండేళ్ల క్రితమే ప్రారంభించి విజయవంతంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 13 సంవత్సరాలు దాటిన బాలికలు మొదలుకొని మహిళలందరికీ 50 రకాల 50వేల రూపాయలు ఖరీదు చేసే ఉచిత వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇప్పటికీ జిల్లాలో 85 శాతం మందికి పరీక్షలు పూర్తయ్యాయని అన్నారు. ఈ పరీక్షల ద్వారా క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులను ముందే గుర్తించి నయం చేసే అవకాశం ఉంటుందన్నారు. మహిళలను చైతన్యం చేసే శుక్రవారం సభ ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని తెలిపారు. గర్భిణీలకు ఏఎంసీ పరీక్షలు, టీఫా స్కానింగ్ వంటి విషయాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో పోషణ మాసం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులను ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎన్ఆర్ సి సెంటర్ కు తీసుకొచ్చి ఒకసారి పరీక్ష చేయించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది రోగులకు ఎల్లవేళలా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. గర్భిణీలకు వైద్య పరీక్షల గురించి తెలిపే ఎన్సీపీ కార్డులను అందజేశారు.అనంతరం క్రిటికల్ కేర్ విభాగంలోని ఐసియు వార్డులను సందర్శించారు. ఇక్కడ రోగులకు అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని సదరం క్యాంప్ ను పరిశీలించారు. సదరం సర్టిఫికెట్ల జారీ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో గోగుల అటెండర్ ల కోసం నిర్మిస్తున్న నూతన షెడ్ ను, క్యాంటీన్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జి జి హెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక నిపుణులు విశ్వకర్మను ఆదర్శంగా తీసుకోవాలి

**-శిల్పకళ, వాస్తుశిల్పి మూలపురుషుడు విశ్వకర్మ**

**-జిల్లా సమీకృత భవనంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు**

**-బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:**



సాంకేతిక నిపుణులు విశ్వకర్మను ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ పేర్కొన్నారుబుధవారం రోజున జగిత్యాల జిల్లా సమీకృత భవన సముదాయం లో శిల్పకళ, వాస్తు శిల్పి విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి అనేది కళలు, శిల్పకళ, మరియు వాస్తుశిల్పానికి ప్రతీక. ఆయన సృష్టికర్త కాబట్టి, ఇంజనీర్లు, వాస్తుశిల్పులు, చేతివృత్తులవారు, మెకానిక్‌లు, మరియు ఫ్యాక్టరీ కార్మికులు ఈ పండుగను గొప్పగా జరుపుకోవాలని కోరారు. నేటి ఆధునిక ప్రపంచంలో, ఇంజనీర్లు, యంత్రాల రూపకర్తలు, సాంకేతిక నిపుణులు విశ్వకర్మను ఆదర్శంగా భావించాలి. శారీరక శ్రమకు, సృజనాత్మకతకు, మరియు వృత్తిపరమైన నైపుణ్యానికి గౌరవం ఇవ్వాలని మన పనిలో విజయం సాధించడానికి విశ్వకర్మ ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ విశ్వకర్మ జయంతి సందర్భంగా, మన జీవితంలో జ్ఞానం, సృజనాత్మకత, శ్రమ యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటూ. మన పనులు దైవికమైనవిగా, సృజనాత్మకమైనవిగా, మరియు సమాజానికి ఉపయోగపడేవిగా మారాలని విశ్వకర్మను ప్రార్థిస్తూ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బిఎస్ లత, బి. రాజా గౌడ్, బిసి సంక్షేమ అధికారిణి జి. సునీత మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నమస్తే కౌశిక్ అన్న.. నమస్తే తమ్ముడు ప్రణవ్ బాగున్నావా..?

**అన్నదమ్ముల్లా పలకరింపులు.. వాళ్లలాగా ఊర్లలో**

**మనమంత కలిసిఉండాలి.. సోషల్ మీడియాలలో మేసేజ్‌లు**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**



రాజకీయాలలో.. శాశ్వత శత్రువులు గానీ, శాశ్వత మిత్రులు గానీ ఉండరు అంటే అతిశయోక్తి కాదు. రాజకీయాలలో హత్యలు అనేవి ఉండవు.. ప్రతినిత్యం ఆత్మహత్యలే ఉంటాయి. రాజకీయ పార్టీలు వేరైన, అధికార హోదాలు వేరైన ఒక్క ప్రాంతంవారం. మనలో మనకు రాజకీయంగా.. సైద్ధాంతికంగా అభిప్రాయ బేధాలు ఉండచ్చు.. ఒకే సమస్యపై ఇద్దరి మనోభావాలు వేరై ఉండవచ్చు. ఒక మహోనీయుడు ఆంగ్ల కవి అన్నట్టు.. ఏ మ్యాన్ ఈస్ పొలిటికల్ ఎనిమల్.. మరో కవి అన్నట్టుగా ఏ మ్యాన్ ఈస్ సోషల్ ఎనిమల్. కవుల మనోభావులు వైరైన రాజకీయాలలో ఇద్దరు పిన్న వయస్కులైన అన్ని సంబందాలకంటే మానవ సంబంధాలు అత్యంత గోప్పవని, ఋజువు చేసిన హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబులు బుధవారం నియోజకవర్గంలోని కమలాపూర్ మండలం గోపాలపూర్ (గుంటూర్‌పల్లి)లో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో ఇద్దరు ఒకరికరు తారాసపడి.. " నమస్తే కౌశిక్ అన్న.. నమస్తే తమ్ముడు ప్రణవ్ బాగున్నావా..?" అంటూ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, ప్రణవ్‌బాబులు కరచలనం చేసుకోవడం అక్కడ ఉన్న ఇరు పార్టీల నాయకులను, కార్యకర్తలను సంబంరామర్చాలలో ముంచెత్తాయి. అనంతరం ఇరువురు నేతలు ఒకే డైనింగ్ టేబుల్‌పై కూర్చోని, ఇరువురి సాధక భాదకాలు మాట్లాడుకుంటూ వారి వారి పార్టీ శ్రేణులతో కలిసి భోజనం చేసే ఫోటోల దృశ్యాలు హుజురాబాద్ నియోజకవర్గంలోని సామాజిక మాధ్యమాలలో మిత్రమా.. మన ఇరు పార్టీల నాయకులవలే.. మనంకూడా, మన ఊర్లలో కలిసిమెలిసి ఉండాలి. మనకెందుకు లొల్లులు, కొట్లాటలు కలిసిమెలిసి ఉందాం.. అంటూ మాద్యమాలలో చక్కర్లు కొడుతున్నాయి. నియోజకవర్గానికి ఇది శుభపరిణామామే ప్రజలు అంటున్నారు.

# నిరంతరాయ శ్రమతోనే మంచి ఫలితాలు సాధ్యం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, ప్రభాతవార్త: జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



నిరంతరాయంగా శ్రమిస్తేనే మంచి ఫలితాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పెద్దపల్లి జిల్లాకు సంబంధించిన నిరుద్యోగ యువతీ యువకులకు సబ్ ఇన్స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుల్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మొదలగు పోస్టులకు ఎంపిక అయ్యేలి విధంగా వారికి రాత పరీక్షలో శిక్షణ ఇచ్చేందుకు 220 మంది ఎస్సై, పిసి, ఎఫ్‌బిఓ, 80 మంది అగ్నివీర్ మొత్తం 300మంది కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పరిశీలించారు. అభ్యర్థులకు అందిస్తున్న శిక్షణ నాణ్యత, వారికి అందుతున్న వసతుల వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. మన జీవితంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రెగ్యులర్‌గా ఫోకస్ చేసి పరీక్షలకు సిద్ధం కావడం వల్ల మంచి ఫలితాలు సాధిస్తామని, శిక్షణలో నేర్చుకున్న క్రమశిక్షణ జీవితాంతం అభ్యర్థులు కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, శిక్షణ అధ్యాపకులు పాల్గొన్నారు.

# హై లెవల్ బ్రిడ్జి పనులకు రూ.5 కోట్లు మంజూరు

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి నియోజవర్గంలోని పెద్ద పల్లి, కాల్వ శ్రీరాంపూర్, జూలపల్లి, ఎలిగేడు, సుల్తానా బాద్ మండలాలలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.5 కోట్లు హై లెవల్ బ్రిడ్జిల పనులకు నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి అహర్నిశలు తాను కష్టపడుతున్నానని, కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి, సంక్షేమమని అన్నారు. జిల్లా కేంద్రానికి సులభంగా ప్రయాణం చేయడానికి రహదారుల, హైలెవల్ బ్రిడ్జి నూతన నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. గ్రామాల నుండి మండలాలకు, అలాగే మండలాల నుండి జిల్లా కేంద్రానికి సులభంగా ప్రయాణం చేయడానికి గొప్ప ప్రణాళికలు రూపొందించి, ఆ రోడ్డు మార్గాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. గత పాలకులు చేసిన తప్పిదాలను చేయకుండా వాటిని పునరావృతం చేయకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని గుర్తు చేశారు. నిధులు మంజూరు చేసిన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ చైతన్య విద్యార్థులకు కిక్ బాక్సింగ్‌లో బంగారు పథకాలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



అస్మిత కిక్ బాక్సింగ్ లీగ్ 2025-26 లో మా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల గౌరవాన్ని పెంపొందించాలని పాఠశాల ప్రిన్సిపాల్ సచిన్ పేర్కొన్నారు. ఈ పోటీలు ఈనెల 14నన వరంగల్ లో నిర్వహించబడ్డాయి. విద్యార్థులు పాయింట్ ఫైట్ విభాగంలో పాల్గొని పలు పతకాలను సాధించారు.విజేతల జాబితా:వీహశ్రీ బంగారు పతకం,లస్య వెండి పతకం,సబా తజ్ వెండి పతకం,ధన్విక వెండి పతకం,వాసుకి కాంస్య పతకం, మహాలక్ష్మి కాంస్య పతకాలు సాధించారు. ఈ విజయానికి శిక్షకుల మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహం, విద్యార్థుల కృషి కారణమని పాఠశాల యాజమాన్యం అభిప్రాయపడింది.ప్రత్యేకంగా శిక్షణ అందించిన పీఈటీలులు మమత ఆర్. ప్రసాంత్ లకు ధన్యవాదాలు తెలిపారు.ప్రిన్సిపాల్ విజేతలను అభినందిస్తూ, విద్యార్థులు చదువులోనే కాక క్రీడలలోనూ ప్రతిభ చూపించి పాఠశాలకి మరింత గౌరవం తేవాలని ఆకాంక్షి ంచారు.

## ఆధ్యాత్మిక భావంతో అట్టహాసంగా యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలో ఆధ్యాత్మిక భావంతో సాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఒబేదుల్లా కొత్వాల్ సాహెబ్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్లు డి.వేణు, జె.అరుణశ్రీలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశంలో పూర్వకాలంలో అద్భుతమైన నైపుణ్యంతో విరాట్ విశ్వకర్మ వంటి మహనీయులు దైవసమానులు ఉన్నారని మన భవిష్యత్తు తరాలు తెలుసుకోవాలని, అందుకు ఇలాంటి ఉత్సవాలు దోహద పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలు విముక్తి పొందిన రోజు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సెప్టెంబర్ 17 అంటే తెలంగాణ ప్రజలు విముక్తి పొందిన రోజు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంను పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రాఘవపూర్ వద్ద గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం వారు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1948 సెప్టెంబరు 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడిరచిందని, దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారని, ఆ తర్వాత సెప్టెంబరు 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారని, ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. దీంతో హైదరాబాద్ రాష్ట్రం ఏర్పడిరదని, అందుకే సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా పాటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ మోబిన్, మాజీ కౌన్సిలర్ పూదర్ చంద్రశేఖర్, పెంచాల శ్రీధర్ రమాదేవి, జావేద్, వెన్నం రవిందర్, మధు తదితరులున్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పద్మజ, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ స్వర్ణ,ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ సరస్వతి,పలు గ్రామపంచాయతీల్లో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేషయ్య సూరి,డిప్యూటీ తహసిల్దార్ అనిల్ కుమార్,వివిధ కార్యాలయాల సిబ్బంది,పోలీసు వారు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. విశ్వకర్మ శోభా యాత్ర బైక్ ర్యాలీ నిర్వహించారు. లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్, చౌరస్తా మీదుగా ర్యాలీని కొనసాగించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండపర్తి నరహరి, కట్ట నగేష్ కుమార్, అధిక సంఖ్యలో స్వర్ణకార సంఘ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు ఘన్ముకుల తిరుపతి, బాలరాజ్ కుమార్ తదితరులున్నారు.

## అర్ధరాత్రి అక్రమ అరెస్టులను ఖండించండి

మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు బెంది నాగభూషణం గౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జెఏసి రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సా గౌడ్‌ను అర్ధరాత్రి అక్రమ అరెస్ట్ చేయడాన్ని ఖండిరచాలని మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు బెంది నాగభూషణం గౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తాళ్ళరాంపూర్ గ్రామంలో గౌడ కులస్తులపై విడిసి జరిపిన దాడిపై స్పందించిన మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జెఏసి రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సా గౌడ్‌ను నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యానగర్‌లోగల వారి నివాసంకు పోలీస్ స్టేషన్‌కు రావాలని వేధించిన నిర్మల్ టౌన్ సిఐపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విడిసిపై చర్యలు తీసుకోకుండా అన్యాయం జరిగిందని సమస్యపై స్పందించిన నాయకులను వేధించడం, రాత్రి అంత నిద్రలు లేకుండా చేసి అక్రమ అరెస్టులు చేయడం సరైంది కాదని అన్నారు.

## 19న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి సేవా సమితి ఆర్జీ1 ఆధ్వర్యంలో హైదరాబాద్ మాత రిసెర్చి ఇనిస్టూట్, స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆయుర్వేద స్పెషలిస్ట్ డాక్టర్ విశ్వనాథ మహర్శిచే ఈ నెల 19న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం జరుగనుందని ఆర్జీ 1 యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. స్థానిక ఆర్ఎసిఒఎ క్లబ్‌లో ఈ ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని తెలిపారు. మందులకు మాత్రం నామ మాత్రపు వెల ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849574706 సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



బిజెపి మండల అధ్యక్షుడు ఆకుల శశి కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని 16వ డివిజన్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం తెలంగాణ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను చేపట్టారు. చాయ్ వాలా దేశ్‌కే ప్రధాని మోడీజీ అనే నినాదంతో ఉచితంగా చాయ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మూకిరి రాజు, మారెపల్లి శ్రీనివాస్, బద్రి దేవేందర్, ఆకుల కుమార్, బాదే క్రాంతికుమార్, మంద సాయి ప్రణీత్, లింగం నాయక్, పొట్ల వెంకటి, గంధం శంకర్, జంజర్ల శ్రీనివాస్, ఆరెంద ఓదెలు, పాషా, ఐలవేణి అనిల్, చెన్నూరి రమేష్, గట్టు శ్రీనివాస్, శివాజీ, బాలయ్య, పోతు శంకరయ్య, సురేష్ తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ I జిఎం కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమారై జాతీయ జెండా ఎగురవేసి, జాతీయ గీతం, రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ నిజాం సంస్థానం ఆధీనం నుండి పలు పోరాటాల ద్వారా తెలంగాణ ప్రాంతం స్వేచ్ఛ పొందిందని, తదనంతరం ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందన్నారు. త్యాగాలు, పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చుకున్నప్పుడే పూర్వీకుల త్యాగాలకు సార్ధకత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంఒఎఐ ప్రతినిధి క్రాంతి కుమార్, ఎఐటియుసి ప్రతినిధి రాజు, అధికారులు ఆంజనేయులు, బ్రహ్మజీ, వీరా రెడ్డి, జివిల్.రాజు, భీమా, మోహన్ రావు, వేణు, హనుమంత రావు, శ్రావణ్ కుమార్, మల్లికార్జున్ యాదవ్, జిఎం ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## స్ఫూర్తి సభలో పాల్గొన్న సిపిఐ నేతలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రావి నారాయణ రెడ్డి ఆడిటోరియంలో బుధవారం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల స్ఫూర్తి సభ జరిగింది. ఈ సభలో గోదావరిఖనికి చెందిన సిపిఐ నాయకులు పాల్గొన్నారు. సభలో పాల్గొన్న వారిలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్, రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, మార్కపూరి సూర్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహసిల్దార్ రాజేష్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో దివ్య దర్శనరావు, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, పోలీస్ స్టేషన్లో సిఐ సుబ్బారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పూసాల రోడ్ చౌరస్తాలో బిజెపి ఆధ్వర్యంలో మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తదితర కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేసి ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

## తెలంగాణకు స్వేచ్ఛను కల్పించిన ఘనత అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంది

గోదావరిఖని, ప్రభాతవార్త:



నిజాం నిరంకుశ పాలనకు చర్మ గీతం పాడి భారత దేశంలో విలీనం చేసి తెలంగాణకు స్వేచ్ఛ.!! సమానత్వాన్ని, హక్కులను కల్పించిన ఘనత అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వందేనని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్ అన్నారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోదావరిఖని రీగల్ షూ మార్ట్ వద్ద ప్రజా పాలన దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బొంతల రాజేష్ హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, కోదండ రామాలయ కమిటీ చైర్మన్ గట్ల రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎండి.ముస్తఫా, పెద్దెల్లి ప్రకాష్, బొమ్మక రాజేష్, అనుమ సత్యనారాయణ, ఫజల్, గుంపుల తిరుపతి, గద్దం శేఖర్, బెంద్రం రాజిరెడ్డి, గుండేటి శంకర్, దాసరి విజయ్, ఎండి.బాబుమియా, రాజిరెడ్డి, మారుపాక శంకర్, స్వప్న, శాంతి, శంకర్, ఆసిఫ్, ఆడేపు రవి, పత్యం రాజు, ఖండం ప్రభాకర్, వేల్పుల లింగం, నరసయ్య తదితరులున్నారు.

## జిల్లాస్థాయి టి.ఎల్.ఎం మేళాలో ఎంపికైన ప్రధానోపాధ్యాయుడు జూపాక సుదర్శన్

– ప్రశంస పత్రమును అందించి అభినందించిన జిల్లా విద్యాధికారి

బీర్ పూర్ ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కు చెందిన పిఎం శ్రీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జూపక సుదర్శన్ బుధవారం రోజున ఎంపికైనట్టు తెలిపారు. జిల్లాస్థాయి టి ఎల్ ఎం మేళాలో బీర్పూర్ మండలం నుండి పీఎం శ్రీ ఎంపిపిఎస్ బీర్పూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ప్రదర్శించిన టి.ఎల్.మేళాలో బహుళ తరగతి బోధన టి ఎల్ ఎం బాక్స్ "కర్రను తిప్పండి పదాలు చదవండి " లో కాస్ట్ నొ కాస్ట్ , ఎకో ఫ్రెండ్లీతో ఇన్నోవేటివ్ మరియు పాఠ్యాంశములతో కూడిన విద్యార్థులకు కూడిన టిఎల్ఎం ను తయారు చేశారు.ఈ బాక్స్ కు నాలుగువైపులా ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులు కర్రలు తిప్పుతూ ఆనందంతో చదవడం రాయడం నేర్చుకుంటారని ఇది వట్టచే తయారుచేసిన 6 బింగ్రీల చక్రాలు సహాయంతో తిరుగుతూ ఉంటుందని తెలిపారు.24 మీటర్ల పొడవు రిబ్బన్ పైన 24 మీటర్ల పొడవు గల చార్ట్ ,వర్ణమాల తో కూడిన చిత్రపటాలు, సరళ, గుణింత,ద్విత్వ, సంయుక్త సంశ్లేషణ పదాలు, వ్యాకరణము ,భాషాభాగాలు చార్ట్ పైన రాయడం జరిగింది,గ్రంథాలయము ,వార్త పత్రికలు, ఇన్నోవేటివ్ తో కూడిన బహుళ తరగతి బోధన ఈ టి ఎల్ ఎం ఒకే సమయంలో ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులు వారి తరగతి పాఠ్యాంశం కనుగుణంగా ఎఫ్.ఎల్.ఎన్ అభ్యసన సామర్థ్యాలు సాధించే విధంగా తయారు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయులు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ బహుళ తరగతి బోధన టిఎల్ఎం ను సందర్శించి అభినందించారు , బహుళ తరగతి బోధన టిఎల్ఎం జిల్లా స్థాయిలోఎంపిక కావడం ద్వారా, జిల్లా విద్యాధికారి కే.రాము చేతుల మీద నుండి ప్రశంస పత్రమును జూపాక



సుదర్శన్ స్వీకరించారు ఇప్పటికే ఎన్నో అవార్డులు సాధించి ఉపాధ్యాయులుగా అంచలంచలుగా ఎదుగుతున్న ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ ను మరోసారి ప్రోత్సహించి అభినందించారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ , జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ , జిల్లా విద్యాధికారి కే .రాము సెక్టోరియల్ ఆఫీసర్లు కొప్పుల రాజేష్ ,చిప్ప సత్యనారాయణ ,మహేష్ ,మరియు వివిధ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, న్యాయ నిర్ణేతలు, పి ఆర్ టి యు టీఎస్ జిల్లా అధ్యక్షులు ఆనందరావు, ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి గారు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,బీర్పూర్ గ్రామస్తులు , అభినందనలు తెలిపారు.

## యాత్ర దానం గోడ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

యాత్ర దానం అనే కొత్త కార్యక్రమానికి ఆర్ టి సి శ్రీకారం చుట్టినది .అందులో భాగంగా బుధవారం జగిత్యాల డిపో ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గోడపత్రికను ఆవిష్కరించడం జరిగినది పట్టణ ప్రముఖులు దాతలు ముందుకు వచ్చి నిరుపేద విద్యార్థులకు మరియు నిరుపేద వృద్ధులను పుణ్యస్థలాలు విహార స్థలాలకు సందర్శించడానికి కోరడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఆ డిపో మేనేజర్ కల్పన. స్టేషన్ మేనేజర్ రవీందర్ రావు ఎస్ జె రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది .

## తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీ

### -తాళం వేసి ఊరికి వెళితే సమాచారం ఇవ్వాలి

టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళితే పోలీస్ స్టేషన్లో సమాచార ఇవ్వాలని జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని అయ్యప్ప దేవాలయం ఆనుకొని ఉన్న హరిహరన్ కాలనీ లో వరుసగా తాళాలు వేసి ఉన్న 3 ఇళ్లలో చోరీ, మొత్తం 12 గ్రా. బంగారం చోరీకి గురైనట్లు తెలిపిన భాదితులు., కాలనీ లో పని చేయని సీసీ కెమెరాలు., చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించిన టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్., ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు తాము ఇంట్లో లేని సమయంలో తమ ఇంట్లో ఉన్న బంగారం, విలువైన వస్తువులు, బంధువుల ఇండ్లలో కానీ, బ్యాంక్ లాకర్లలలో భద్రపరచుకోవాలని సూచించారు., వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎప్పటికపుడు మెంటెనేన్స్ చేయాలని, సీసీ కెమెరాలు ఉండడంతో ఇటువంటి దొంగతనాలలో దొంగలను పట్టుకోవడం సులభం అవుతుందని తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన్న మరియు విమోచన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోడీ జన్మద్నిన మరియు విమోచన దినోత్సవం వేడుకలు సందర్భంగా ఘనంగా స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు . మాజీ ళ్ళి ప్రచరక్ జింక రామాంజనేయులు గారు మాట్లాడుతూ మోడీజీ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని, మీ అద్భుతమైన నాయకత్వంతో దేశప్రజలను ముందుకు తీసుకెళ్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు కోరారు.విమోచన దినోత్సవం వేడుకలు సందర్భంగా అప్పటి కేంద్ర హోం మంత్రివర్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు నిజాం సర్కార్ మెడలు వంచిన రోజు, అన్నారు రజాకార్ రక్కసి మూకలను అణిచివేసిన రోజు, నిరంకుశ, బానిసత్వ, రాచరిక , రాక్షస పాలన సంకెళ్ల నుండి తెలంగాణా విముక్తి పొంది భారతమాత ఒడిలో చేరిన రోజు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన అమరులను స్మరించుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ తిదిళీ రాజు, జింక రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి ్మ, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, నరేందుల శ్రీనివాస్, వేముల పోచమల్లూ, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, చిట్లా గంగాధర్, దొండపటి జనార్ధన్ రెడ్డి, ఎడమల వెంకట్ రెడ్డి, బండి సత్యనారాయన, రాజేందర్, ళ్ళి వీరన్న, గొల్లపల్లి సత్యనారాయణ గౌడ్, బొందుకురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి జిల్లా కార్యవర్గంలో పలువురికి చోటు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గంలో సుల్తానాబాద్ కు చెందిన పలువురు బిజెపి నాయకులు చోటు దక్కింది. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కడారి అశోక్ రావు, ఉపాధ్యక్షులుగా సౌదరి మహేందర్, కోశాధికారిగా కామని రాజేంద్ర ప్రసాద్ లకు చోటు దక్కింది. వీరి నియామకం పట్ల పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా లారీ ఓనర్స్ అధ్యక్షునిగా సామ్రాట్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా లారీ ఓనర్ అసోసియేషన్ సభ్యులందరు కలిసి బుధవారం ఎనుగంటి సామ్రాట్ ని జగిత్యాల జిల్లా లారి ఒనర్ అసోసియేషన్ అద్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జగిత్యాల జిల్లా లారీ ఒనర్స్ అందరు కలిసి ఉపాధ్యక్షులుగా మహమ్మద్ అన్వర్ ఎం ఏ ముకరాం బాయ్ ప్రదాన కార్యదర్శి బొమ్మలు శషర్ సహాయ ప్రదాన కార్యదర్శి అంజవ్ కాన్ కోశాదికారి రాచూండ శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు ఎం ఏ ఫారుక్ షేక్ వాజిద్కొండ శ్రీనివాస్ ఎండి ఫీర్ దోస్ రఫీక్ మోహన్ లను ఎన్నుకున్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన చల్గల్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రజలు



జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ చల్గల్ డబల్ బెడ్ రూమ్ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పెండెం రాములు గౌడ సంఘం అధ్యక్షుడు అబ్బూరి మల్లేశం గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిపిఓ లను స్థానిక మండల కేంద్రాల్లోని విధులు కేటాయించాలి

### సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కొత్తగా నియమించబండ జిపిఓ అధికారులను ఇతర నియోజకవర్గాలలో విధులు కేటాయించడంతో ఇబ్బందికరంగా ఉందని సొంత మండలాల్లోనే వారి విధులను కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి బుధవారం లేఖ రాశారుగతంలో వీఆర్వోలుగా పనిచేసిన కొత్తగా నియమితులైన గ్రామ పాలన అధికారుల ను వారి స్థానిక మండలాలకు దూరంగా ఉన్న ఇతర నియోజకవర్గాలకు కేటాయించబడ్డారని కొన్ని విభాగాలలోని జిల్లా స్థాయి అధికారులు వారి స్వంత అసెంబ్లీ విభాగంలో పనిచేస్తున్నారు అని గ్రామ పాలన అధికారులు చిన్న స్థాయి ఉద్యోగులు కాబట్టి వారి విధులను నిజాయితీగా నిర్వర్తించడం ఇతర నియోజకవర్గంలో జీవించడం కష్టమవుతుందని వారి స్థానిక మండలాలు కాకుండా ఇతర నియోజకవర్గాలకు జిఓపిలను కేటాయించడం ద్వారా 24 గంటల్లోపు ప్రజల ఇంటి వద్ద మరిన్ని సేవలను అందించడం సులభం అవుతుందనికాబట్టి వారి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొని సూచనలను ప్రాధాన్యతగా సవరించడానికి స్థానిక మండలాలు కాకుండా వారి నియోజకవర్గంలో జిపిఓల పోస్టింగ్లను కేటాయించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి కోరారు



## విశ్వకర్మ జయంతి ప్రపంచ ప్రజానీకానికి శుభాకాంక్షలు

జగిత్యాల ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని శ్రీ విశ్వకర్మ భగవానుని పవిత్ర జయంతి సందర్భంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఘనంగాశ్రీ విశ్వకర్మ భగవానుని యజ్ఞం నిర్వహించడం జరిగింది.పవిత్ర కార్యములో భాగంగా భక్తులు ఘనంగా హాజరైశ్రమకు, సమృద్ధికి ప్రజానీకానికి అందరి భగవంతుని ఆశీస్సులు కలగాలని ప్రార్థించారు.ఈ పవిత్ర యజ్ఞం ద్వారాసమస్త వృత్తులు, నిర్మాణ, యాంత్రిక పని, సృజనాత్మక శక్తికిఅంతర్గత శక్తి మరియు దివ్య ఆశీర్వాదాలు అందించాలని మనసారా ప్రార్థించారుభగవంతుని కృపాకటాక్షంతోప్రపంచ సృష్టి శక్తి మెరుగై, అన్ని రంగాల్లో సమృద్ధి, శాంతి, అభివృద్ధి కలగాలని కోరుకుంటూ ఈ పుణ్యకార్యం విజయవంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అయిల సత్యనారాయణ పట్టణ అధ్యక్షులు సంకోజి రమణ పడకంటి ఆనందం, కుంభోజి నారాయణ, పడకండి నరహరి, గాజోజు నిరంజన్ చారి, కొత్తపెల్లి మారుతి రావు, నాంపల్లి రామస్వామి, బల్యాల గంగారం, రంగోజి నారాయణ, పెగడపల్లి శ్రీనివాస్, కోరుకంటి రాము, శ్రీ పల్లి భూమయ్య, కొమరోజు రాజేందర్, శ్రీమంతుల హనుమండ్లు, బొమ్మెన వినోద్ శ్రీ విశ్వకర్మ భగవానుడి కృప నిరంతరం మనతో ఉండాలి.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను మండలంలోని శ్రీరాముల పల్లె, ఆత్మకూర్ గ్రామాలలో లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుదవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. లబ్ధిదారులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏం సి వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్ అత్తెన శివయ్య, మాజీ సర్పంచ్ శనిగరం మల్లేశం, మాజీ ఎంపిటిసిలు లంబ లక్ష్మణ్, మందాటి గంగయ్య, అత్తెన శివరాజం, రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి, రమేష్ రెడ్డి, రామ్ రెడ్డి, రాజలింగు, రేగుంట బాపయ్య, వరద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ సృష్టికర్త విశ్వకర్మ భగవానుడు

### బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



విశ్వకర్మ భగవానుని జయంతి సందర్భంగా మండల కేంద్రంలో నెలకొల్పిన విశ్వకర్మ భగవానుని బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు దర్శనం చేసుకున్నారు. అనంతరం మండలంలోని విశ్వకర్మలను ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసకల వృత్తులకు సకల కళలకు సర్వ మానవాళికి అవసరాలు తీర్చిన విరాట్ స్వరూపుడు విశ్వకర్మ భగవానుడు అలాంటి విశ్వకర్మ భగవానుడిని ఆరాధిస్తే ప్రపంచ చలనానికి తోడ్పడే అందరినీ స్మరించుకున్నట్లే అని అన్నారు.సహస్రవృత్తుల సమస్త చిహ్నాలను దేవతల చేతిలో కనిపిస్తాయి అన్నారు. కార్మికులు ఉపయోగించే పరికరాలన్నీ విరాట్ విశ్వకర్మ సృజించిన చిహ్నాలే అని మనకు వేదాలు చెబుతున్నాయి అన్నారు. విశ్వకర్మ జయంతి ఉత్సవాలలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి కన్నం అంజయ్య ,ధర్మపురి కన్వీనర్ కొమ్ము రాంబాబు ,జిల్లా ప్రధాన కార్యదర్శిలు పిల్లి శ్రీనివాస్, నడవాల తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి ,మాజీ మండల అధ్యక్షులు కట్ట మహేష్ ,సీనియర్ నాయకులు ధనికుల నవీన్, బరిగల భూమయ్య ,కొక్కు లక్ష్మణ్, కళ్యాణ్, ఎదులపురం సాయి, దూష ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## తాళం వేసి ఉన్న ఇళ్లలో చోరీ

### -తాళం వేసి ఊరికి వెళితే సమాచారం ఇవ్వాలి

టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళితే పోలీస్ స్టేషన్లో సమాచార ఇవ్వాలని జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని అయ్యప్ప దేవాలయం ఆనుకొని ఉన్న హరిహరన్ కాలనీ లో వరుసగా తాళాలు వేసి ఉన్న 3 ఇళ్లలో చోరీ, మొత్తం 12 గ్రా. బంగారం చోరీకి గురైనట్లు తెలిపిన భాదితులు., కాలనీ లో పని చేయని సీసీ కెమెరాలు., చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించిన టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్., ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు తాము ఇంట్లో లేని సమయంలో తమ ఇంట్లో ఉన్న బంగారం, విలువైన వస్తువులు, బంధువుల ఇండ్లలో కానీ, బ్యాంక్ లాకర్లలలో భద్రపరచుకోవాలని సూచించారు., వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎప్పటికపుడు మెంటెనేన్స్ చేయాలని, సీసీ కెమెరాలు ఉండడంతో ఇటువంటి దొంగతనాలలో దొంగలను పట్టుకోవడం సులభం అవుతుందని తెలిపారు.

## ప్రధాని నరేంద్ర మోడీ జన్మద్నిన మరియు విమోచన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోడీ జన్మద్నిన మరియు విమోచన దినోత్సవం వేడుకలు సందర్భంగా ఘనంగా స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు . మాజీ ళ్బ్బి ప్రచరక్ జింక రామాంజనేయులు గారు మాట్లాడుతూ మోడీజీ ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని, మీ అద్భుతమైన నాయకత్వంతో దేశప్రజలను ముందుకు తీసుకెళ్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు కోరారు.విమోచన దినోత్సవం వేడుకలు సందర్భంగా అప్పటి కేంద్ర హోం మంత్రివర్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు నిజాం సర్కార్ మెడలు వంచిన రోజు, అన్నారు రజాకార్ రక్కసి మూకలను అణిచివేసిన రోజు, నిరంకుశ, బానిసత్వ, రాచరిక , రాక్షస పాలన సంకేళ్ల నుండి తెలంగణా విముక్తి పొంది భారతమాత ఒడిలో చేరిన రోజు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసి అసువులు బాసిన అమరులను స్మరించుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ తిదిళీ రాజు, జింక రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెళ్ళి కాశీ నాదం, మాజీ కౌన్సిలర్ అరవ లక్షి ్మ, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, నరేందుల శ్రీనివాస్, వేముల పోచమల్లూ, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, చిట్లా గంగాధర్, దొందపటి జనార్ధన్ రెడ్డి, ఎడమల వెంకట్ రెడ్డి, బండి సత్యనారాయన, రాజేందర్, ళ్బ్బి వీరన్న, గొల్లపల్లి సత్యనారాయణ గౌడ్, బొందుకురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలిసిన శ్రీ రుద్రా భవాని సేవా సమితి సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శ్రీ రుద్రా భవాని సేవా సమితి సభ్యులు జగిత్యాల వారి ఆధ్వర్యం లో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం లో పంచమ శ్రీ దుర్గ శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి అందజేశారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కి ఆహ్వాన పత్రిక అందజేసిన గౌడసంఘసభ్యులు



జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మోతే తిమ్మాపూర్ గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలసి సెప్టెంబర్ 24వ తేదీన గౌడ సంఘ భవన నిర్మాణ శంకుస్థాపనకు గౌడ పారిశ్రామిక సహకార సంఘం వనదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారుఈ కార్యక్రమంలో జగిత్యాల మోతే తిమ్మాపూర్ గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## టౌన్ 3 సెక్షన్ లో విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్డులోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్కో డివిజనల్ ఇంజనీర్ కే గంగారం తెలిపారు. 18 న గురువారం ఉదయం 8:30 నుండి11:00 వరకు జగిత్యాల టౌన్3 సెక్షన్ పరిధిలోని జయశంకర్ విగ్రహం, సాయి బార్ అండ్ రెస్టారెంట్, రిజిస్ట్రేషన్ ఆఫీసు ప్రాంతంలో 11 కేవి డివిజన్ ఆఫీస్ ఫీడర్ కొత్త లైన్, మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వెల్లడించారు. కలుగుతున్న అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని గంగారం కోరారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్ లు ఆరిఫ్ అలీ ఖాన్,అనిల్ కుమార్, రామ్ నరసింహారెడ్డి,సుధాకర్, కరుణాకర్ ఆర్.ఐ లు కిరణ్ కుమార్,సైదులు, వేణు, ఎస్.ఐ లు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాగు నీటి కోసం ఖాళీ బిందెలతో మహిళల నిరసన

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని వంతడుపుల గ్రామ పరిధిలో గల నారెడ్డి పల్లె మహిళలు తాగు నీటి కోసం బుధవారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు.గత కొద్ది రోజుల నుండి మిషన్ భగీరథ నీరు సరఫరా కావడములేదని కార్యదర్శికి విన్నవించిన ఫలితం లేదని వాపోయారు. అంతే కాకుండా ప్రత్యామ్నాయంగా కనీసం బోర్ కూడా లేక పోవడముతో తాగు నీటికి ఇబ్బందులు ఎదురుకుంటున్నామని మహిళలు ఆవేదన చెందారు.సంబంధిత అధికారులకు విన్నవించిన స్పందన లేక నిరసన చేపట్టినట్లు తెలిపారు.అంతే కాకుండా పల్లెకు వచ్చే రహదారి పూర్తిగా గుంతల మయం అయిందని ఎన్నో సార్లు సమాచారం అందించిన స్పందన లేదన్నారు. సమాచారం తెలుసుకున్న మండల అధికారి నిరసన చేస్తున్న మహిళలకు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడముతో మహిళలు నిరసన విరమించారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ

తిరుమలగిరి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి మున్సిపల్ పరిధిలో జనగాం రోడ్ హైవే రోడ్ దగ్గర మున్సిపల్ కమిషనర్ ఎండి మున్వర్ అలీ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేస్తూ లయన్స్ క్లబ్బు సభ్యులతో కలిసి చుట్టూ పరిసరాల పరిశుభ్రతను చేశారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండాల డాక్టర్ మురళీధర్, కార్యదర్శి రమేష్, కోశాధికారి బొట్టు సుందర్, సభ్యులు ఇమ్మడి వెంకటేశ్వర్లు మున్సిపల్ వార్డు అధికారులు, సానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీర్, బిల్ కలెక్టర్లు, ఆర్పీలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడీ జన్మదినం సందర్బంగా రక్తదాన శిబిరం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త




ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదినం పురస్కరించుకొని మండల కేంద్రములో బుధవారం బిజెపి నాయకులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.పలువురు యువకులు రక్త దానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ అడిచెర్ల రాజు,అధ్యక్షులు అనిల్,రాష్ట్ర నాయకులు మ్యాకల మల్లేశం,బత్తిని సాయిగౌడ్,శ్రీనివాస్,ముత్తవ్వ, హరీష్,నాగసముద్రాల సంతోష్,చిమ్మనగొట్టు శ్రీనివాస్,పెంటల వేణు,కొమ్ముల అశోక్,లంకోజీ చంద్రం,కట్కూరి తిరుపతి, గుంటి మహేష్ పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయం లో జెండా ఆవిష్కరణ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త




ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయములో బుధవారం జెండా ఆవిష్కరణ చేశారు.మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు, ఉపాధి హామీ సిబ్బంది,ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ చిత్రపటాన్ని నేసిన నేత కళాకారుడు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణంలోని నేత కళాకారులను హరిప్రసాద్ ప్రధాని పుట్టినరోజు పురస్కరించుకొని మోదీ చిత్రపటాన్ని చేనేత మగ్గంపై నేశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ దేశ ప్రధాని పుట్టినరోజు సందర్భంగా మోదీ చిత్రపటాన్ని 20 రోజులు శ్రమించి మగ్గం పైన వేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రిగా మోదీ దేశ ప్రజలకు మెరుగైన పాలన అందిస్తూ ప్రపంచ దేశాలలో భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. గతంలో జి20 లోగోను ఆవిష్కరించడం జరిగింది అని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలను ప్రోత్సహించాలని కోరారు.

## స్వస్త్ నారీ శక్తి పరివార్ కార్యక్రమం

జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 17:(ప్రభాత వార్త)

జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేటి నుండి అక్టోబర్ 2వ తారీఖు వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబ అభియాన్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డాక్టర్ భూక్యా నగేష్ నాయక్ మాట్లాడుతూ ప్రజా భాగస్వామ్యంతో మహిళలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడం, ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చేయడం, ఆరోగ్యకరమైన జీవనశైలి నిర్వహణ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న వారిని, నివిగి,నేత్ర,రక్తపోటు,మధుమేహం, దంరు. మాలోతు బిచ్చునాయక్, సూపర్ వైజర్ లలిత, నర్సింగ్ ఆఫీసర్లు సునీత,మాధవి, చొక్కయ్య, వీరయ్య ,అనూష ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం జాతీయ జెండాను ఎగురవేసిన ప్రభుత్వ విప్,

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ప్రజా పాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఎగుర వేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల పై వివరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 77 సంవత్సరాలు పూర్తి చేసుకుని 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ రోజును తెలంగాణ ప్రజా పాలన వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు . 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారత దేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర్య భారతావనిలో 60 ఏండ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు .2047 నాటికి దేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉంటుందన్నారు .మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ఇందిరా మహిళా శక్తిలో భాగంగా డీఆర్డీఏ, మెప్మా ఆధ్వర్యంలో జిల్లాలోని ఎస్ హెచ్ జీల ద్వారా 23 ఫర్టిలైజర్ షాపులు ప్రారంభించడం జరిగింది అన్నారు . ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 7వేల 111 లక్ష్యానికి గాను ఇప్పటిదాకా 1 వెయ్యి 586 యూనిట్లను గుర్తించి 200 కోట్ల బ్యాంక్ రుణాలు ఇవ్వడం జరిగింది అన్నారు. చేయూత పింఛన్లు జిల్లాలో లక్ష 17 వేల 370 మంది పింఛన్ దారులకు ప్రతి నెలా రూ.25 కోట్ల 73 లక్షలు పంపిణీ చేయడం జరుగుతుంది అన్నారు. ఎస్ హెచ్ జీ మహిళలకు చీరలు సిరిసిల్లలోని నేతన్నలకు చేతి నిండా పనితో భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు .రాష్ట్రంలోని 64 లక్షల 70 వేల మందికి పైగా ఉన్న ఎస్ హెచ్ జీ సభ్యులకు ఏడాదికి ఉచితంగా రెండు ఏకరూప చీరల కోసం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల మరమగ్గాలకు కేటాయించడం జరిగినది అన్నారు . జిల్లాలోని మరమగ్గాల ఆసాములు, కార్మికులు, అనుబంధ కార్మికులకు 8 నుంచి 10 నెలల వరకు ఉపాధి పొందుతున్నారన్నారు. ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించి, రాష్ట్రంలో 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం అందించడం జరుగుతున్నది. లక్ష 77 వేల 851 కుటుంబాలు, జిల్లాలో కొత్తగా 14 వేల 75 రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది అన్నారూ . 30 వేల 376 మంది కుటుంబ సభ్యుల పేర్లు ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో చేర్చడం జరిగింది. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో... రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది అన్నారు .అన్నారు. గతేడాది ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టి రాష్ట్రంలోని 25 లక్షల 35 వేల మంది రైతులకు, రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేసి, కొత్త చరిత్ర సృష్టించడం జరిగింది అన్నారు .ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించి, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామన్నారు . జిల్లాలో 393 మంది రైతుల కుటుంబాలకు 18 కోట్ల రూపాయలు బీమా కింద పంపిణీ చేశాము అన్నారు . రైతు భరోసా కింద లక్ష 26వేల 278 మంది రైతులకు 149 కోట్ల 27 లక్షల రూపాయలు పంపిణీ చేశామన్నారు. రాష్ట్రంలో 7 వేల 178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేశామన్నారు. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నామని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతున్నది అన్నారు . దీని కోసం రూ.16 వేల 691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లించడం జరుగుతున్నది అన్నారు. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3వేల 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు



చేయడం జరిగిందన్నారు. దీనికి రూ.22 వేల 500 కోట్లు వెచ్చించడం జరుగుతున్నది. జిల్లాలో 12 వేల 623 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, 7 వేల 927 ఇండ్లు సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు, మిడ్ మానేర్ ముంపు గ్రామాల ప్రజలకు 4వేల 696 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మంజూరు చేసిందన్నారు. జిల్లాలో 2023 డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు 119 కోట్ల 50 లక్షల రూపాయల విలువైన 315 లక్షల జీరో టికెట్లపై మహిళలు ప్రయాణం చేయడం జరిగిందన్నారు . గృహ జ్యోతి ద్వారా మొత్తం 17 లక్షల 52 వేల జీరో కరెంట్ బిల్లులు జారీ చేసి, రూ. 67 కోట్ల 70 లక్షల లబ్ది చేకూర్చాము. జెగ్గారావుపల్లి, పద్మనగర్, పాపయ్యపల్లి, గుండారం, తిప్పాపూర్(వేములవాడ)లో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాల కోసం ఎన్.పీ.డీ.సీ.ఎల్ కు ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో వైద్యారోగ్యంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేయడం జరిగింది అన్నారు . ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచగా, డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి ఆగస్ట్ 2025 వరకు 24 వేల 154 మంది రోగులు రూ. 62 కోట్ల విలువైన ఆపరేషన్లు, ఇతర వైద్య సేవలు పొందడం జరిగింది అన్నారు . భూ భారతి అమలులో భాగంగా జిల్లాలో అవసరమైన గ్రామ పాలన అధికారులను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నియమించడం జరిగింది అన్నారు ఉపాధి హామీ పథకం, ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, స్వచ్ఛభారత్ వంటి విభాగాల్లో రూపాయలు 7 కోట్ల 80 లక్షల విలువ గల 258 పనులు చేపట్టడం జరుగుతున్నది. చివరి ఆయకట్టుకు నీరు అందించేలా: తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నామని, కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీపడమని ప్రకటించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాబాయి, ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో బుధవారం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవంను పురస్కరించుకొని ప్రజా పాలన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జాతీయ పతాకాలను ఎగురవేసి నివాళులు అర్పించారు. మున్సిపాలిటీలో కమిషనర్ సమ్మయ్య, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆంజనేయులు, రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ కనకయ్య, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు జాతీయ పతాకావిష్కరణ ఆవిష్కరింపజేశారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మున్సిపల్ ఆధ్వర్యంలో కార్మికులు, సిబ్బంది పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు...

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని చల్లూరు గ్రామంలో బుధవారం మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవంను పురస్కరించుకొని మండల బిజెపి అధ్యక్షుడు బత్తిని నరేష్ జాతీయ జెండాను ఎగురవేశారు.

-- ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు...

భారత ప్రధాని మోదీ 75 వ జన్మదిన వేడుకలు బుధవారం మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్సింహా రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పుప్పాల రఘు, మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్, మాజీ అధ్యక్షుడు ఆదిరెడ్డి, నాయకులు సంపత్ రావు, ఉడుత కుమార్, ఎనగంటి శ్రీనివాస్, మారముల్ల కొమురయ్య, ముత్యాల రవీందర్, పెద్ది మల్లా రెడ్డి, పర్లపెల్లి స్వామి, బూత్ అధ్యక్షులు జాన అరవింద్, ఓదెలు, నాగరాజు, శ్రీనివాస్, అశోక్ తో పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని జన్మదిన వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:



తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను కమలాపూర్ మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధించినప్పటికి హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో ఉందని, నిజాం పాలనలో రజాకార్ల వ్యవస్థ ఈ ప్రాంత ప్రజలపై అత్యాచారాలు చేసిందని, సర్దార్ వల్లభాయ్ పటేల్ నిర్ణయంతో ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానానికి విముక్తి లభించిందని పలువురు వక్తలు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. నరేంద్ర మోదీ ఒక ఛాయ్‌వాల నుంచి మొదలు కొని దేశ ప్రధానిగా ఎదిగి, ప్రపంచ దేశాలలో తన స్థానాన్ని సుస్థిర పరచుకున్న మహానేత అని ర్యాకం శ్రీనివాస్ అన్నారు. కరోనా సమయంలో ప్రపంచానికి వ్యాక్సిన్ ను ఎగుమతి చేసి ఎందరో ప్రాణాలు కాపాడారని కొనియాడారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు, యువకులు పారిశుద్ధ్య పనులలో భాగస్వాములు కావాలి

మున్సిపల్ కమీషనర్ అయాజ్



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధేశాల మేరకు మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ్ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వచ్ఛత హీ ర్యాలీ నిర్వహించారు. పాత మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీచౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ ఈ నెల 17వ తేది నుండి ఆక్టోబర్ 2 గాంధీజయంతి వరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజసంఘాల నాయకులు భాగస్వాములు అయి పురాతన ఇనోవేటివ్ దేవాలయాలు, వివిధ స్థలాలను శుభ్రం చేద్దామని, నేను శుభ్రంగా ఉంచుతూ, గాందీజీ భారతమాత సంకెళ్ల నుండి స్వేచ్ఛ కల్పించారని, ఇప్పుడు మన దేశాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి నేను కష్టపడుతానని, స్వచ్ఛతకు సమయం కేటాయిస్తానని, ప్రతి సంవత్సరం 100 గంటలు, ప్రతి వారం రెండు గుంటలు స్వచ్ఛందంగా స్వచ్ఛతపై పనిచేద్దామని ఆయన అన్నారు. ప్రపంచంలో పరిశుభ్రంగా కనిపించే దేశాలలో భారతదేశాన్ని చేరుస్తామని వారు ప్రతిజ్ఞ చేసారు. నేను, నా కుటుంబం, నా వీధి, నా పట్టణం, నా గ్రామం, నేను పనిచేసే చోట పరిశుభ్రంగా ఉండేలా చూస్తానని ఆయన అందరితో ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమానికి ప్రజలు, యువకులు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, జమ్మికుంట పట్టణాన్ని క్లీన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దే క్రమంలో పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ అయాజ్, అధికారులు పలువురు చీపురు పట్టి శుభ్రం చేసారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ సతీష్, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, సానటరీ ఇన్‌స్పెక్టర్ సదానందం, ఈఈ శ్రీకాంత్‌లతో పాటు మెప్మా సిఎల్‌ఆర్పి, ఆర్పిలు, పారిశుద్య కార్మికులు, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## కన్నతల్లిని పోషించని కుమారులకు ఆర్డీవో కౌన్సిలింగ్

జమ్మికుంట/హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామానికి చెందిన ములుగు రాజమ్మకు సంబంధించిన కేసులో అధికారులు జోక్యం చేసుకొని తన కుమారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వివరాల ప్రకారం.... హుజురాబాద్ మండలం కనుకుల గిద్దె గ్రామానికి చెందిన ములుగు రాజమ్మ అనే వృద్ధురాలు తన ముగ్గురు కుమారులు తనను పోషించడం లేదని హుజురాబాద్ ఆర్డీవోకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆయన స్పందించి కుమారులకు తల్లిని చూసుకోవాలని పోషణ నిమిత్తం నెలకు 3000 రూపాయలు ఒక్కొక్కరు ఇవ్వాలని ఆదేశించారు. కాగా ఆర్డీవో ఆదేశాలను కుమారులు అమలు చేస్తున్నారా లేదా అన్న విషయాన్ని తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించడంతో బుధవారం అధికారులు గ్రామానికి వచ్చి రాజమ్మను కుటుంబ సభ్యులను కలిసి విచారణ జరిపారు. తల్లి పోషణ సక్రమంగా చేయడం లేదని తెలుసుకున్నవారు కుమారులకు కౌన్సిలింగ్ నిర్వహించి, తల్లిని పోషించే బాధ్యత కుమారులదేనని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి సూచించారు. కాగా తల్లి బాధ్యత తీసుకుంటామని వారు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో డివిసి కౌన్సిలర్ టి. పద్మావతి, ఎఫ్ఆర్ఓ రవి, జిపిఓ ప్రశాంత్, ఆర్ఐ శేఖర్, హెడ్ కానిస్టేబుల్ మధు, మల్లయ్య, శ్రీనివాస్, పులి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన వేడుకలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవంను పురస్కరించుకొని జమ్మికుంట బిజెపి పార్టీ ఆఫీసు ముందు పార్టీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15 వచ్చినప్పటికి తెలంగాణ ప్రజలకు పదమూడు నెలల తర్వాత అంటే 1948 సెప్టెంబర్ 17 న ఆనాటి కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అప్పటి హైదరాబాద్ సంస్థానాన్ని కేంద్రంగా పరిపాలించిన నిజాం, రజాకార్ల పై ఆపరేషన్ పోలో పేరుతో పోలీసు యాక్షన్ మొదలు పెట్టి హైదరాబాద్ ని ముట్టడించారు. కేవలం మూడు రోజుల్లోనే నిజాం నవాబు తన ఓటమిని అంగీకరించి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు మోకరిల్లాడని, అదే రోజు తెలంగాణ ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేసారని పేర్కొన్నారు. కానీ తెలంగాణ ప్రజలకు చరిత్ర దాచిన కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ఉద్యమ సమయంలో సెప్టెంబర్ 17 అధికారికంగా జరపాలని కొట్లాడిన కేసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం కొన్ని వర్గాల ఓట్ల కోసం విమోచన దినోత్సవాన్ని విస్మరించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవాన్ని జరుపుతున్న ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా ఓటు రాజకీయం చేస్తుందని, రేపు రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరిపి, దీని చరిత్ర పాఠ్యపుస్తకాల్లో చేర్చుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వీణవంక మండలంలో ఘనంగా పరిపాలన దినోత్సవం

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రంతో పాటు 26 గ్రామాల్లో ప్రజా పరిపాలన దినోత్సవం బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అనుపమ, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ మెరుగు శ్రీధర్, విద్యాధికారి కార్యాలయంలో విద్యాధికారి సుద్దాల శోభారాణి, కళాశాలలో ప్రిన్సిపాల్ కె. రాజిరెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఆవుల తిరుపతి, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక ఉన్నత, ప్రాథమిక పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు, పంచాయితీ కార్యాలయాల్లో పంచాయితీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ నిజాముద్దీన్ తో పాటు వివిధ శాఖల ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



## మొబైల్ పోగొట్టుకున్న బాధితుడికి అందజేత

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామానికి చెందిన నకిర్త రాజు ఇటీవల తన విలువైన వన్ ప్లస్ మొబైల్ ను పోగొట్టు కున్నాడు. ఈ మొబైల్ విలువ సుమారు 40 వేల రూపాయలు. రాజు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆ మొబైల్ ను గుర్తించి, బుధవారం పోలీసులు నకిర్త రాజుకు తిరిగి అప్పగించారు. ఈ విషయాన్ని సిఐ హరిక్రిష్ణ తెలిపారు. మొబైల్ ను గుర్తించడానికి పోలీసులు అధునాతన ట్రాకింగ్ టెక్నాలజీని ఉపయోగించారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మొబైల్ ను త్వరితంగా గుర్తించడం సాధ్యమైందని సిఐ హరికృష్ణ తెలిపారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సామాన్యుల చైతన్యానికి చారిత్రక ప్రతీక“

డా. డి.సూర్య కమార్

**నకిరేకల్. ప్రభాతవార్త. సెప్టెంబర్ 17** బుధవారం రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ చరిత్ర శాఖ నిర్వహించిన తెలంగాణ సాయుధ రహితంగా పోరాటం స్ఫూర్తి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడిన డాక్టర్ సూర్య కుమార్ నిజాం ప్రభుత్వ ఘాతుకాలపై తిరుగబడిభూమి భుక్తి నేలతల్లి విముక్తి సాధనలో మట్టిమనుషులు చేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సామాన్యుల చైతన్యానికి చారిత్రక ప్రతీక . ప్రపంచ వ్యాప్తంగా గత శతాబ్దంలో సంభవించిన ప్రజా ఉద్యమాల్లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం అపూరమైందని,కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పేద ప్రజలు దొరలు దేశ్ ముఖ్ లు జాగీర్దార్ల ఆగడాలకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంవీరోచితమైందని, దొడ్డికొమురయ్య అమరత్వం,చాకలి ఐలమ్మ ధీరత్వం,భీంరెడ్డి నర్సింహారెడ్డి,రావినారాయణ రెడ్డి,ధర్మభిక్షం,మల్లు స్వరాజ్యం,ఉప్పల మల్సూరు, నర్రా రాఘవరెడ్డి, ఆరుట్లకమలాదేవి, ఆళ్వారు స్వామి,షోయబుల్లాఖాన్,మగ్దుంమొహియుద్దీన్,దాశరధి,కాళోజీల సాహసం వన్నెతరగనిదని,వెట్టి చాకిరీ విముక్తి, భూ పంపిణీ, మహిళల ముందడుగు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సామాజానికి అందించిన స్ఫూర్తి అని,యువత విద్యార్థులు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని భక్తితో అధ్యయనం చేయాలని సూర్యకుమార్ అన్నారు. ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అధ్యక్షత వహించారు తెలంగాణ సాయుధపరైతంగా పోరాటం జ్ఞాపకాలపై నిర్వహించిన ఆల్బమ్ తయారీ



పోటీ లో విజేతలకు సూర్యకుమార్ చేతులు మీదుగా ప్రధానాచార్యులు బెల్లి యాదయ్య నగదు బహుమతులను అందజేశారు కళాశాల తరఫున సూర్య కుమార్ ను ప్రధాన ఆచార్యులు అధ్యాపకులు సన్మానించారు ఈ కార్యక్రమానికిహిస్టరీ అధ్యాపకులు సంధానకర్తగా వ్యవహరించగావైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు శ్రీనివాస్, హరిత, మధుసూదన్ రెడ్డి, శంకర్,నర్సింహాచారి, శివశంకర్, రవీందర్,ఉపేందర్, సుభాషిణి కార్యాలయ సిబ్బంది సుదర్శన్, కార్తీక్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## శనిగరం గ్రామాభివృద్ధికి డిఎస్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ సహకారం

కమలాపూర్, ప్రభాత వార్త:



మన ఊరు – మన కర్తవ్యం అనే థీమ్ తో కమలాపూర్ మండలం శనిగరం గ్రామ పురోగతికి నిరంతరం తోడ్పాటు అందిస్తున్న డిఎస్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ బుధవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా శనిగరం గ్రామంలోని కొన్ని సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకుంది. గ్రామంలో దీర్ఘకాలంగా వీధి లైట్లు లేకపోవడం వల్ల రాత్రి సమయాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని డిఎస్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు దూడ శ్రీకాంత్ నేతృత్వంలో శనిగరం గ్రామ పంచాయతీకి 200 ఎల్ఈడి బల్బులు, 40 హోల్డర్లు, 60 మీటర్ల విద్యుత్ వైరు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో శనిగరం గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవళిక, వరికోలు వెంకటరాజ్యం, దేశిని శ్రీనివాస్, నిగ్గుల లింగయ్య, గూడూరు శ్రీనివాస్ తో పాటు ఫౌండేషన్ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి తమ మద్దతు తెలియజేశారు.

# బీసీలకు రిజర్వేషన్లు అమలు చేశాకే ఎలక్షన్లకు పోతాం

... మంత్రి శ్రీధర్ బాబు



**నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 17** బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూనే స్థానిక సంస్థలకు వెళ్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు సూర్యాపేటలో ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు తిరిగి హైదరాబాదుకు వెళుతూ నార్కట్ పల్లి కి చెందిన సన్నిహితుడు మురారిశెట్టి హరీష్ దివ్య కు చెందిన పల్లె రుచులు హోటల్లో కాసేపు ఆగారు.. విలేకరులతో మాట్లాడారు.. రాహుల్ గాంధీ ఆలోచన లకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది అన్నారు కేంద్ర ప్రభుత్వాన్ని కూడా ఒప్పించినా ఘనత రాహుల్ గాంధీకి చెందుతుందన్నారు రాష్ట్రం లో స్థానిక సంస్థల్లోనూ బీసీ రిజర్వేషన్ను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు.. సామాన్యుడికి మేలు చేయాలని ఆలోచనలు రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు.. ఎవరైనా



స్పాన్సర్ ముందుకు వస్తే ఐటీ పార్కు తెరవడానికి కొత్తగా ఏర్పాటు చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు సూర్యాపేటలోని ఐటి పార్కు అనవసరంగా రెండు కోట్ల రూపాయలు చెల్లిస్తున్న నేపథ్యంలో మూసివేయడం జరిగిందన్నారు.. నార్కట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుగా వారికి ఘన స్వాగతం పలికి సాల్వాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి మాజీ జెడ్పిటిసి దూారమెట్ల సత్తయ్య యాదవ్ ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షుడు మాజీ పాశం శ్రీనివాస్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేరిపోతుల భరత్ ఆర్యవైశ్య మహాసభ మండల గౌరవ అధ్యక్షులు ఇడుకుల్లా బిక్షమయ్య భాశెట్టి శ్రీనివాసులు ప్రవీణ్ చొక్కొల్లా అనిల్ తాజా మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న ప్రజ్ఞపురం సత్యనారాయణ ఎస్.కే సమ్మద్ గెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:




తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు సెప్టెంబర్ 17 బుధవారం కమలాపూర్ మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో బాబు, మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సురేష్, పోలీస్ స్టేషన్ లో సిఐ హరికృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఆయా పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో బాబు సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలోనే అత్యంత కీలకమైందని, బానిస పాలన నుంచి విముక్తి జరిగిందని అన్నారు. వేలాది మంది త్యాగాల ఫలితంగా నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగిందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరుల గురించి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలసాని రమేష్, ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**కట్టంగూర్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త,** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. బుధవారం కట్టంగూర్ మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అలుగుబెల్లి శేఖర్ రెడ్డి, నాయకులు సంపత్ రెడ్డి, యనమల నర్సింహ, పులిగిల్ల జహంగీర్, మేడబోయిన శంకర్, పులిగిల్ల జహంగీర్, మేడబోయిన శంకర్, పుల్లిగిల్ల పరుశురాములు, సోమనబోయిన నాగరాజు, యనమల సాగర్, పెంజర్ల నాగరాజు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే వీరేశం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి, ఇస్మాయిల్ పల్లి మాజీ సర్పంచ్ పుల్లిగిల్ల అంజయ్య, నకిరేకల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రక్తదానం

**పిట్టల వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు...!!**

**ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 17** కేతేపల్లి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పిట్టల వెంకట్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రక్తదానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కేతేపల్లి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రక్తదానం చేయడం జరిగినది. నరేంద్ర మోడీ ఇలాంటి మరి ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ఆకాంక్షి ంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు మాజీ జిల్లా ఉపాధ్యక్షురాలు అయిత గోని అనిత, మండల ప్రధాన కార్యదర్శి కొరెల్లి వెంకటేశ్వర్లు, మాజీ మండల అధ్యక్షుడు నరసింహచారి, మండల ఉపాధ్యక్షురాలు సమ్మెట విజయలక్ష్మి ్మ, మండల ప్రధాన కార్యదర్శి ఇరగ దీండ్ల పద్మ, మండల ఉపాధ్యక్షురాలు నూకల సంధ్య, ఇనుపాము ల బూత్ అధ్యక్షురాలు తిరుగుడు శైలజ, బూత్ అధ్యక్షులు కంచర్ల రాము, ప్రధాన కార్యదర్శి పోకల రమేష్, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

-- కాంగ్రెస్ ఇంచార్జీ ప్రణవ్



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ లో త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణి జరగబోతోందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ తెలిపారు. బుధవారం కమలాపూర్ మండల కేంద్రంలో అసంపూర్తిగా నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను ఆయన సందర్శించారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిర్మించిన ఈ ఇళ్ల మరమ్మతుల కోసం సంబంధిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరాలు అందజేసినట్లు చెప్పారు. కమలాపూర్ లో 320 ఇళ్లు, గూడూరులో 50 ఇళ్లు, మర్రిపల్లి గూడెంలో 50 ఇళ్లు అర్హులైన నిరుపేదలకు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని వొడితల ప్రణవ్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, అర్హులైన వారికి అందరికి ఇల్లు ఇస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముగిసిన విశ్వకర్మ యజ్ఞమహోత్సవాలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

ఐదు రోజులపాటు నిర్వహిం చిన విశ్వకర్మ పంచాహ్నిక యజ్ఞ మహోత్స వాలు బుధవారం నిత్య పూజల అనంతరం స్వామివారి శోభాయాత్రతో వైభవంగా ముగి సాయి. బుధవారం చివరి రోజు విశ్వబ్ర బ్రహ్మ పూజ మంటప పూజలు పూర్ణాహుతి పూజలు విశ్వకర్మ పతాక ఆవిష్కరణ, విగ్రహ ఉద్వాసన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాదం అందించారు.సాయంత్రం స్వామివారి విగ్రహంతో గ్రామంలోని వీధుల గుండా డి జె చప్పుల మధ్య మహిళలు మంగళహారతులతో వెంట నడుస్తూ యువతీ యువకులు కోలాటలాడుతూ నృత్యాలు చేస్తూ శోభయాత్ర నిర్వహించిన అనంతరం స్వామివారి విగ్రహాన్ని సంఘ భవనంలో ఉంచారు. బుధవారం ఉదయం స్వామివారిని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు టీవీ సత్యం, కార్యవర్గ సభ్యులు దర్శించుకున్నారు. వారికి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో స్వామివారి చిత్రపటం అందజేసి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల ,పట్టణ అధ్యక్షులు బలభక్తుల కిషన్, పోలకల రాజ గణేష్, ప్రధాన కార్యదర్శి దేవరకొండ కర్ణాకర్, యువజన సంఘం అధ్యక్షులు తిప్పర్తి రాజుకుమార్, వివిధ గ్రామాల నుంచి విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు పెద్దలు ఎత్తున తరలివచ్చి స్వామివారినీ దర్శించుకున్నారు. ఐదు రోజులపాటు నిర్వహించిన పూజాదిక కార్యక్రమాలలో విశ్వబ్రాహ్మణ పురోహితులు బ్రహ్మశ్రీ ఎదులాపురం భాస్కరాచార్యులు, రేవెల్లి తిరుపతి చార్యులు, కట్ట సత్యనారాయణ చార్యులు, కొత్తపెల్లి తిరుపతి ఆచార్యులు కార్యక్రమాలు నిర్వహించారు.

# రౌడీల్లా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి**

**ముత్తారం, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ నాయకులు రౌడీల్లా ప్రవర్తిస్తున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని అడవీ శ్రీరాంపూర్ చౌరస్తా వద్ద బుధవారం బిఆర్ఎస్ నాయకులు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఇంటిపై కాంగ్రెస్ శ్రేణులు ఇంటి ముందు దాడికి దిగారని అన్నారు. ఇలాంటి చర్యలు సరైంది కాదని, మరోసారి ఇలా వ్యవహరిస్తే సహించేబోయేది లేదని హెచ్చరించారు. ఎన్నో ఏళ్లుగా మంథని నియోజక



వర్గాన్ని దుద్దిళ్ల కుటుంబం పాలిస్తున్నప్పటికీ చేసి అభివృద్ధి మాత్రం శూన్యమని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయినప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చక, ప్రజలను, రైతులను దోవ పట్టించేందుకు కాంగ్రెస్ నాయకులు ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. రైతులకు యూరియా బస్తా దొరకక అరిగోస పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇలాంటి దుశ్చర్యలు మాని ప్రజా సంక్షేమంపై దృష్టి సారించాలని హితవు పలికారు. పోలీసులను అడ్డు పెట్టుకొని మంథని నియోజక వర్గంలో అప్రజాస్వామికంగా కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. దీన్ని మంథని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, జక్కుల ముత్తయ్య, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు నూనె కుమార్, నాయకులు నాంసాని సమ్మయ్య, చల్ల సమ్మయ్య, కూరాకుల ఓదెలు, తిత్తుల శ్రీనివాస్, లింగం చిన్నమల్లయ్య, మధూకర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# చరిత్రను మలుపు తిప్పిన సెప్టెంబర్ 17

**ఇనుగుర్తి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త:**

తెలంగాణ చరిత్రను మలుపు తిప్పిన రోజు సెప్టెంబర్ 17 అని తాసిల్దార్ తరంగిణి అన్నారు. మండల కేం ద్రంలోని తాసిల్దార్ కా ర్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ శతాబ్దాల బానిస సంకెళ్లను తుంచేసిన సందర్భం 1948 సెప్టెంబర్ 17 తెలంగాణకు విముక్తి లభించిన రోజు దానినే తెలంగాణ విమోచన దినోత్స వం గా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు అలాగే జిల్లా పరిషత్ పాఠశాలలో ఎంఈఓ రూపా రాణి,రైతు వేదికలో ఏవో భూక్యా మహేందర్ లు జాతీయ జెండా ఆవిష్కరించారు అలాగే మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను పంచాయతీ కార్యదర్శులు ఆవిష్కరించారు కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పక్షం రోజుల పాటు స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాలు

**సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కార్యక్రమాలు నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**


**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ పై జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ శిశు సంక్షేమ పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళల ఆరోగ్యం కోసం సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వతేదీ వరకు స్వస్థ్ నారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు. పోషణ మహోత్స వం కార్యక్రమాన్ని ప్రారంభించిన :కలెక్టర్ బి. సత్యప్రసాద్.సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు నిర్వహించు పోషణ మహోత్సవం కార్యక్రమంలో పౌష్టికాహార లోపాన్ని పిల్లలలో గర్భిణీలలో బాలింతలలో నివారించడం మరియు రక్తహీనతను తగ్గించడం మరియు ధైర్య మంచినీరు పరిశుభ్రత పారిశుధ్యం పౌష్టికాహారం గురించి ప్రజల్లో చైతన్యం కలిగించేలా పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు."వోకల్ ఫర్ లోకల్" నినాదంతో గ్రామీణ ఉత్పత్తులను ప్రోత్స హించి చిన్నపిల్లలకు మెరుగైన ఆహారపు అలవాట్లుఅలవర్చే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కోరారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో గ్రామస్థాయి నుంచి మున్సిపాలిటీల వరకు నిర్వహించే ఈ కార్యక్రమం స్పెషలిస్ట్ వైద్యులు చికిత్స అందజేయాలని సూచించారు. మాతా, శిశు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధతోపాటు మహిళలకు వచ్చే వివిధ రకాలహైపర్ టెన్షన్, డయాబెటీస్, సర్వికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, అనేమియా, టిబి వంటి వ్యాధులను ప్రాథమిక స్థాయిలో గుర్తించి పరీక్షలను నిర్వహించి సూచనలు ఇవ్వాలని తెలిపారు.పక్షం రోజులపాటు నిర్వహించే స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నేడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని తెలిపారు. మహిళలు స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు. ఆడపిల్లలు మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి వ్యాధులు చూపకుండా జాగ్రత్త వహించాలన్నారు.మహిళలు ఎటువంటి ఆరోగ్య సమస్యలున్నా కూడా సమీప ఆరోగ్య కేంద్రంలో పరీక్షి ంచుకోవాలని తెలిపారు. 15 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని విజవంతం చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎం సి హెచ్ సూపరింటెండెంట్ కృష్ణ మూర్తి, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, డిడబ్ల్యూవో నరేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కవ్వంపల్లిని కలిసిన జిపిఓ అధికారులు

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మానకొండూరు మండలం జిపిఓ అధికారులుగా నూతనంగా బాధ్య తలు చేపట్టిన 18 మంది అధికారులు బుధవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ను ప్రజా భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు జిపిఓ అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి , మండల జీపీఓ అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని కలిసిన శ్రీ రుద్రా భవాని సేవా సమితి సభ్యులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



శ్రీ రుద్రా భవాని సేవా సమితి సభ్యులు జగిత్యాల వారి ఆధ్వర్యం లో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం లో పంచమ శ్రీ దుర్గ శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి అందజేశారు.

# ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కి ఆహ్వాన పత్రిక అందజేసిన గౌడసంఘుసభ్యులు



**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మోతే తిమ్మాపూర్ గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి సెప్టెంబర్ 24వ తేదీన గౌడ సంఘ భవన నిర్మాణ శంకుస్థాపనకు గౌడ పారిశ్రామిక సహకార సంఘం వనదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్స వ ఆహ్వాన పత్రికను అందజేశారుఈ కార్యక్రమంలో జగిత్యాల మోతే తిమ్మాపూర్ గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# టౌన్ 3 సెక్షన్ లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్డులోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్కో డివిజనల్ ఇంజనీర్ కే గంగారాం తెలిపారు. 18 న గురువారం ఉదయం 8:30 నుండి11:00 వరకు జగిత్యాల టౌన్3 సెక్షన్ పరిధిలోని జయశంకర్ విగ్రహం, సాయి బార్ అండ్ రెస్టారెంట్, రిజిస్ట్రేషన్ ఆఫీసు ప్రాంతంలో 11 కేవి డివిజన్ ఆఫీస్ ఫీడర్ కొత్త లైన్, మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వెల్లడించారు. కలుగుతున్న అసౌకర్యానికి వినియోగదారులు సహకరించాలని గంగారం కోరారు.

# జిల్లా పోలీస్ కార్యాలయం ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్ లు ఆరిఫ్ అలీ ఖాన్,అనిల్ కుమార్, రామ్ నరసింహారెడ్డి,సుధాకర్, కరుణాకర్ ఆర్.ఐ లు కిరణ్ కుమార్,సైదులు, వేణు, ఎస్.ఐ లు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.